ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -335 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 23 మార్చి 2026

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

## ఐఎస్‌బీ లెర్నింగ్ సమ్మిట్-2026లో చంద్రబాబు



- అన్ని విధాలా రాజధాని అభివృద్ధి
- నాలెడ్జ్ ఎకానమీని ఊహించే ఐటీకి ప్రోత్సాహం
- సెల్‌ఫోన్ల గురించి మాట్లాడితే.. చులకన చేశారు
- వైసీపీవాళ్లు అమరావతిని శ్మశానమని గేలి చేశారు
- తిరుమల దర్శనాలలో ఏఐ టెక్నాలజీ వినియోగం
- కల్తీ నెయ్యికి ఆస్కారం లేకుండా ప్రయోగశాలలు
- భవిష్యత్తులో ఏఐ, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం

**హైదరాబాద్, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** ఏపీ రాజధాని అమరావతిని హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని నిర్మాణం కోసం భూ సమీకరణ చేశామన్నారు. రాజధానిని అద్భుత నగరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. వైసీపీ హయంలో నాటి పాలకులు అమరావతిని శ్మశానం అంటూ గేలి చేశారని, తర్వాత దాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. 2024లో తమ ప్రభుత్వం వచ్చాక రాజధానిని పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. అమరావతిని స్మార్ట్, బ్లూ-గ్రీన్ రాజధానిగా అభివృద్ధి చేయడంతో పాటు హైదరాబాద్‌ను మించి ఎదిగేలా లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. అమరావతిలో త్వరలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని, భవిష్యత్‌లో క్వాంటం పరికరాల తయారీకి కూడా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఇండియన్ **మిగతా 2లో...**




# ట్రంప్ అల్టిమేటం

## హార్మోజ్ తెరుచుకుంటే విద్యుత్ సంస్థలు పేల్చేస్తాం

- హర్మూజ్ తెరిచే ఉంది... ట్రంప్ అల్టిమేటానికి ఇరాన్ కౌంటర్
- 48 గంటల్లో హర్మూజ్ జలసంధి తెరవకుంటే దాడులంటూ ట్రంప్ హెచ్చరిక
- ప్రపంచ చమురు రవాణాపై తీవ్ర ప్రభావం చూపే పరిణామం
- హర్మూజ్ జలసంధిపై ఇరాన్ కీలక ప్రకటన
- శత్రు దేశాల నౌకలు మినహా అన్నింటికీ ప్రవేశం ఉందని వెల్లడి


2లో.

### ఏపీ పరిశ్రమల చరిత్రలో
# కొత్త అధ్యాయం...
## నేడు అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన




**అమరావతి, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. రాష్ట్ర ఉక్కు రంగంలో ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా అత్యంత భారీ పెట్టుబడికి మార్గం సుగమం అయింది. ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఇండియా, రాష్ట్రంలో రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. **మిగతా 2లో...**

# 25 ఏళ్లుగా అధికారంలో..
## ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

- భారత్‌లో అత్యధిక కాలం ప్రభుత్వాధినేతగా మోదీ రికార్డు
- సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు బ్రేక్
- సీఎంగా, పీఎంగా కలిపి 25వ సంవత్సరంలోకి అడుగు
- సోషల్ మీడియాలోనూ అరుదైన మైలురాళ్లు దాటిన ప్రధాని


2లో.

2లో.

# మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ పరిధి విస్తరణ
- వర్సిటీ కిందకు 113 పాలిటెక్నిక్, 282 ఐటీఐ కాలేజీలు
- రద్దు కానున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి
- ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి స్కిల్స్ యూనివర్సిటీ
- విద్యా విధానం-2026 సిఫార్సుల మేరకు కీలక మార్పులు

# రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





**హైదరాబాద్‌మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** రైతుబంధు పాలన పోయి రాబందుల పాలన వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎక్స్ ద్వారా స్పందించారు. పండించిన పంటను కాంగ్రెస్ సర్కారు కొనకపోవడంతో నానాకష్టాలు పడుతున్న రైతన్నల గోడు తెలుసుకునేందుకు నవంబర్ 18న తాను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆదిలాబాద్ మార్కెట్ యార్డ్‌కు వెళ్లానని గుర్తు చేశారు. అంతకు ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి మీడియాతో కష్టాలు చెప్పుకుంటూ కన్నీటి పర్యంతం అయ్యారని గుర్తు చేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా ఆయన సోయాబీన్ పంటను కొనడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, ఆయనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించారని వివరించారు. రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం గణపతి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఆత్మహత్య కాదనీ, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యనే అని తెలిపారు.

# మళ్ళీ మాదే అధికారం



## రూ.3500 కోట్ల రైతు భరోసా విడుదల

- ఎగుమతులు చేసే స్థాయికి రైతులు ఎదగాలి
- సిద్దిపేటలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మంత్రి పదవి
- వ్యవసాయమూ తెలుసు..
- చీడపీడలకు ఏ మందు వేయాలో తెలుసు
- అన్ని నియోజకవర్గాల్లో సమానంగా అభివృద్ధి
- : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- నర్మెట్టలో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం,
- వంట నూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన



**మెదక్ మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** ”రైతులు ఒకే విధంగా పంటలు వేయకుండా పంటల మార్పిడి చేసుకోవాలి.. దానివల్ల పంటలు పుష్కలంగా పండి ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటారు. వాణిజ్య పంటల సాగువైపు మళ్లాలి. రైతు భరోసా నిధులు విడుదల చేస్తున్నాం.. రాష్ట్రంలోని 73 లక్షల మంది రైతులకు ఈ పెట్టుబడి సాయం అందనుంది. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలో నర్మెట్ట గ్రామంలో రూ.300 కోట్లతో నిర్మించిన ఆయిల్‌పామ్ పరిశ్రమను ఆదివారం మంత్రులతో కలిసి ప్రారంభించారు. అక్కడే నిర్మించతలపెట్టిన వంటనూనె రిఫైనరీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రైతు ఉత్సవాల బహిరంగ సభలో రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. ఇవాళ బ్యాంకులకు సెలవు దినం కావడంతో రైతుల ఖాతాల్లో రేపు డబ్బులు జమ కానున్నాయి. తొలి విడతగా ఎకరంలోపు ఉన్న రైతులకు రూ.3,600కోట్లు ఖాతాల్లో జమకానున్నాయని, **మిగతా 2లో...**

# ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు: పవన్



**అమరావతి, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** సమస్త జీవజాతులకూ ప్రాణాధారమైన నీటి ప్రాముఖ్యతను గుర్తించి, ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించడంతో పాటు నీటి సంరక్షణకు ఎన్డీయే రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఎక్స్ వేదికగా తెలిపారు. ‘పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ద్వారా జల్‌జీవన్ మిషన్, ఉపాధి హామీ పథకం సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా పలు నీటి సంరక్షణ, నీటి సరఫరా కార్యక్రమాలు చేపట్టాం. సుస్థిర నీటి వనరుల అభివృద్ధి నుంచి సంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ కోసం తీసుకుంటున్న ఈ చర్యలు భవిష్యత్తు అవసరాలకు నీటి భద్రతను కల్పిస్తాయి’ అని పవన్ పేర్కొన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా.. ప్రతి నీటి బొట్టునూ సంరక్షిద్దాం-మన భవిష్యత్తును రక్షిద్దాం అని ప్రతినబూనాలని పవన్ పిలుపునిచ్చారు.

# హైదరాబాద్‌ను మించి.. అమరావతి!

**మొదటిపేజీ తరువాయి**

స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్–2026లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, సాంకేతికత, ఆర్థిక సంస్కరణలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రసంగించారు. ఆయన ఏమన్నారంటే..

1991లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు తీసుకొచ్చిన ఆర్థిక సంస్కరణలను అందిపుచ్చుకున్నాం. అదేదిశగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను వ్యవసాయ ఆధారిత రాష్ట్రం నుంచి పారిశ్రామిక, ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో అడుగులు వేశాం. ఐటీకి సూచికగా సైబర్ టవర్స్‌ను నిర్మించాం. 'నాలెడ్జ్ ఎకానమీ' భవిష్యత్తుని ముందుగానే అంచనా వేసి ఐటీ రంగాన్ని ప్రోత్సహించాం. దీంతో బెంగుళూరు, చెన్నైలాంటి నగరాలను వదలి అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ హైదరాబాద్‌లో అడుగుపెట్టాయి. అప్పట్లో నేను సెల్‌ఫోన్ గురించి మాట్లాడితే పంపుసెట్ల గురించి మాట్లాడాలని విమర్శించారు. జీనోమ్ వ్యాలీ ఏర్పాటు, ఐఎస్‌బీ స్థాపన, ఫార్మా రంగంలో రెండు తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలవడం కూడా అప్పటి నిర్ణయాల ఫలితమే. కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి ప్రపంచానికి వ్యాక్సిన్ సరఫరా జరగడం ఈ ఎకోసిస్టం విజయానికి నిదర్శనం.

వైసీపీ హయాంలో ఏపీ బ్రాండ్ పూర్తిగా తుడిచి పెట్టుకుపోయింది. 2024లో తిరిగి అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రమంతా సర్వనాశనం అయింది. విభజన సమయం కంటే దారుణంగా రాష్ట్ర పరిస్థితి తయారైంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనపై వేగంగా నిర్ణయాలు తీసుకున్నాం. ప్రస్తుతం పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ ముందంజలో ఉంది. ఇప్పటి వరకు దాదాపు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి అత్యంత కీలకం. గోదావరిలో భారీ వరదలు వచ్చినా తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నాం. 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశాం. తర్వాత కాలంలో వైసీపీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా దయాఫ్రం వాల్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ రూ.1000 కోట్ల వ్యయంతో పనులు చేపట్టాల్సి వస్తోంది. త్వరలో ఈ ప్రాజెక్టును పూర్తిచేసి ఇతర రాష్ట్రాలకు కూడా ప్రయోజనం చేకూరుస్తాం. అలాగే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తూ, విశాఖలో గూగుల్, రిలయన్స్ సహా డేటా సెంటర్లు ఏర్పాటు చేయనున్నాం.

భవిష్యత్ సాంకేతికతలో కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం, డ్రోన్స్, స్పేస్, ఎలక్ట్రానిక్స్ రంగాలు కీలకం. వీటికి అనుగుణంగా డ్రోన్ సిటీలు, స్పేస్, ఎలక్ట్రానిక్స్ హబ్‌లను అభివృద్ధి చేస్తున్నాం. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వంటి పునరుత్పాదక ఇంధనాలు విద్యు త్ రంగాన్ని ప్రభావితం చేస్తాయి. తక్కువ ఖర్చుతో విద్యుత్ అందించడమే లక్ష్యం. ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో ఇంధన కొరతలు, ముఖ్యంగా ఎల్పీజీ కొరత నేపథ్యంలో పీఎన్జీ ప్రాధాన్యం పెరిగింది. దక్షిణ భారతదేశంలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ఏపీ అగ్రస్థానంలో నిలుస్తుంది.

తిరుమలలో ఏఐ సాంతికేతికతను వినియోగించి దర్శనాల సామర్థ్యాన్ని 15--20 శాతం పెంచనున్నాం. ప్రసాదాల తయారీలో వినియోగించే పదార్థాలను ఆధునిక ప్రయోగశాలల ద్వారా నిరంతరం పరీక్షిస్తున్నాం. గతంలో ఉన్నట్లుగా కల్తీ నెయ్యి సమస్యలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నాం. రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేలా 'డిజిటల్ హెల్త్ రికార్డులు' రూపొందిస్తున్నాం. భవిష్యత్తులో ఏఐ డాక్టరేవీ సవలు అందుబాటులోకి తీసుకురానున్నాం. రైతులకు ఏఐ ఆధారిత సేవలు అందించి వ్యవసాయాన్ని ఆధునికీకరించనున్నాం. ఉద్యాన, ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఎగుమతులను పెంచాలని యువ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు.. 15 శాతం స్థిర వృద్ధి రేటు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్తులో జనాభా అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని 'పాపులేషన్ మేనేజ్‌మెంట్'పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.


పీపీపీ మోడల్ ద్వారా మౌలిక వసతుల అభివృద్ధి సాధ్యమైందని సీఎం చంద్రబాబు తెలిపారు. "పీపీపీ విధానంలో చేపట్టిన జేగురుపాడు విద్యుత్ ప్రాజెక్టు వంటివి విజయవంతమయ్యాయి. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారులు, ఎయిర్‌పోర్టులు వంటివి దేశ అభివృద్ధికి దోహదపడ్డాయి. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం అరకు కాఫీని ప్రపంచ మార్కెట్లో ప్రమోట్ చేయడానికి 'నాంది' ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశాం. ప్రస్తుతం దీనిని గ్లోబల్ స్థాయిలో ప్రోత్సహించేందుకు ఆనంద్ మహీంద్ర లాంటి ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పేదల ఆర్థిక, సామాజిక పురోగతికి పీ4 కార్యక్రమం కీలకం. 'గివ్ బ్యాక్ టు సొసైటీ' భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలి." అని సీఎం పిలుపునిచ్చారు.

# 25 ఏళ్లుగా అధికారంలో..

## ప్రభుత్వాధినేతగా ప్రధాని మోదీ సరికొత్త రికార్డు

**హైదరాబాద్ , మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**

ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు.



పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

### సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

# మళ్లీ మాదే అధికారం

**మొదటిపేజీ తరువాయి**

ఆ తర్వాత రెండో విడతలో రూ.2,650 కోట్లు, చివరి విడత గా రూ.2,760 కోట్లు విడుదల చేయను న్నామని తెలిపారు. మొత్తం 45 రోజుల్లో రైతు భరోసా కింద 9వేల కోట్ల రూపాయలను 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో వేస్తామన్నారు.రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో కేసీఆర్ హయాంలో రైతుల కోసం ప్రతినెలా రూ.2533 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం 28 నెలల్లో ప్రతి నెలా రూ.5500 కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చు చేస్తోందని చెప్పారు. తుఫాన్‌కి కామారెడ్డి ప్రాంతాల్లోని పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ.10 వేల పరిహారం ఇచ్చామని అన్నారు. ఈ 28 నెలల్లో రైతుల కోసం లక్షా 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.

### రైతులు వాణిజ్య పంటల వైపు వెళ్లాలి..

ఒకప్పుడు క్వింటాల్ పసుపు అమ్మితే తులం బంగారం వచ్చేది, కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయని సీఎం అన్నారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాలని సూచించారు. రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపాలని, రంగారెడ్డి జిల్లా చుట్టూ ఒకప్పుడు పాడి పరిశ్రమ, పండ్ల తోటలు ఉండేవని, ఇప్పుడు రియల్ ఎస్టేట్‌తో అవన్నీ కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పంట మార్పిడి కోసం రైతులు పూనుకోవాలని, మిల్లెట్స్, ఆకు కూరలు లాంటి పంటలు పండించాలని సూచించారు.

### ప్రయివేటు మోజు వద్దు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెద్ద రైతు.. వ్యవసాయం గురించి ఆయనకు తెలిసినంతగా ఎవరికీ తెలియకపోవచ్చుని, ఆయన వ్యవసాయశాఖ మంత్రిగా ఉండటం మన అదృష్టమని ముఖ్యమంత్రి అన్నారు. పంట మార్పిడి కోసం కృషి చేయాలని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ప్రధానిని కలుస్తామన్నారు.



మహిళల కోసం సోదరుడిగా నిలబడుతానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యుత్తమ శిక్షణ పొందిన టీచర్లు లక్ష మందికిపైగా పనిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని, వచ్చే విద్యాసంవత్సరం నుంచి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ప్రారంభిస్తున్నామని చెప్పారు.

నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రారంభించడమే కాకుండా విద్యార్థులకు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామన్నారు. ప్రయివేట్ మోజులో పడొద్దు.. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఇంజినీరింగ్ పూర్తి చేస్తే ఉద్యోగం వస్తుందన్న గ్యారెంటీ లేదు కానీ ఏటీసీ (అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు)లో చదువుకుంటే ఉద్యోగం కల్పించే బాధ్యత తనది అని చెప్పారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతినెలా రూ.2వేల చొప్పున స్కాలర్‌షిప్ ఇస్తామని తెలిపారు.

### సిద్దిపేటలో అవకాశం ఇవ్వాలి

2029లోనూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి రాబోతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ గెలవాలని, ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యేను మంత్రిని చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటను 1984 నుంచి ఒకే కుటుంబం పాలిస్తోందని ఒక్కసారి ఇతరులకు కూడా అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుల విషయంలో బీఆర్ఎస్‌లా తాము వ్యవహరించడం లేదని, నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టు నిర్వాసితులను ఒప్పించాకే పనులు ప్రారంభించామని తెలిపారు.

"మూసీలో మీ మొసలి కన్నీరు ప్రజలు అర్థం చేసుకోవడం లేదనుకుంటున్నారా? అభివృద్ధి జరగకుండా అడ్డం పడుకుంటామంటే ఊరుకుంటామా? ముఖ్యమంత్రినై సిద్దిపేటకు రాలేదా? 2029లో మళ్లీ గెలిచి సిద్దిపేటకు వస్తామ"ని సీఎం విశ్వాసం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుతో రాజకీయంగా తనకు భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కానీ వారి నియోజకవర్గాల్లోనూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ నిజాయితీ నిరూపించుకుంటున్నామని చెప్పారు. నర్మెట్ట ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ పనులు తాను ముఖ్యమంత్రి అయ్యాకే ప్రారంభమయ్యాయని చెప్పారు. నిధుల విషయంలో తానేమీ వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు.

కావాలంటే.. 2014 నుంచి 2023 వరకు కొడంగల్‌కు ఎన్ని నిధులు ఇచ్చారు? తామొచ్చాక ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు ఇచ్చామో లెక్కలు తీద్దామని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. పేదల కోసం పని చేస్తాం తప్ప రాజకీయ నాయకుల కోసం తాము పని చేయబోమని చెప్పారు. తనకు వ్యవసాయం తెలుసని, చీడపురుగులకు ఏ మందు వేయాలో బాగా తెలుసునని అన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు.

## ఏపీ పరిశ్రమల చరిత్రలో

# కొత్త అధ్యాయం...

**మొదటిపేజీ తరువాయి**

అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఏర్పాటు చేయనున్న ఈ భారీ పరిశ్రమకు సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన చేయనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్‌ను రెండు దశల్లో నిర్మించనున్నారు. పూర్తయిన తర్వాత ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ఇది కలిగి ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్లాంట్‌కు అనుబంధంగా రూ.11,198 కోట్ల వ్యయంతో ఒక క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మిస్తున్నారు. దీనివల్ల అదనంగా మరో 6 వేల మందికి ఉపాధి దొరకనుంది. ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో విశాఖ ఎకనమిక్ రీజియన్ ఒక ప్రధాన పారిశ్రామిక హబ్‌గా రూపాంతరం చెందనుండగా, జాతీయ, అంతర్జాతీయ ఉక్కు మార్కెట్‌లో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుంది.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును వీలైనంత వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోంది. ముఖ్యంగా, ప్లాంట్ నుంచి జాతీయ రహదారి–16కు అనుసంధానం చేసేందుకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులను శరవేగంగా చేపట్టింది. పారిశ్రామిక అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఇది స్పష్టం చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ చర్యలు అద్దం పడుతున్నాయి.

సోమవారం జరిగే ఈ చారిత్రక శంకుస్థాపన కార్యక్రమానికి ప్రభుత్వ ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం నేరుగా రాజయ్యపేటకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3:40 గంటలకు ప్లాంట్‌కు సంబంధించిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించి, ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకాన్ని ఆవిష్కరిస్తారు. సాయంత్రం 4:50 గంటలకు జరిగే సభలో సీఎం ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమానికి ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు హాజరవుతున్నారు.

# మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

**హైదరాబాద్ , మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**

తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి.ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం–2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.గత ఏడాది ఆగస్టులో పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

# ట్రంప్ అల్టిమేటం

**మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**

హర్మూజ్ జలసంధిని అన్ని దేశాల నౌకల కోసం తెరిచే ఉంచామని, అయితే తమ శత్రు దేశాలకు చెందిన నౌకలను మాత్రం అనుమతించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 48 గంటల అల్టిమేటం నేపథ్యంలో టెహ్రాన్ ఈ కీలక ప్రకటన చేసింది. సమన్వయంతో ముందుకు వచ్చే ఇతర దేశాల నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చని తెలిపింది.

అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ)లో ఇరాన్ సీనియర్ ప్రతినిధి అలీ మౌసావి ఈ విషయాలను వెల్లడించారు. జలసంధిలో ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులకు అమెరికా, ఇజ్రాయెల్లే కారణమని ఆయన ఆరోపించారు. తాము దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తామని, అయితే దురాక్రమణలను అడ్డుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నావికుల భద్రత కోసం ఐఎంవోతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.మరోవైపు, 48 గంటల్లోగా హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రపంచంలోని మొత్తం చమురు రవాణాలో దాదాపు ఐదో వంతు ఈ జలసంధి నుంచే జరుగుతుంది. దీంతో ఇక్కడ ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

## ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో

# 10శాతం తల్లిదండ్రులకు..

**18 ఏండ్లలోపు పిల్లల డిజిటల్ మీడియాపై నియంత్రణ**

**విద్వేష ప్రసంగాల నిరోధానికి చట్టం -**

**సాధ్యాసాధ్యాలపై చర్చించనున్న మంత్రివర్గం**

**సీఎం రేవంత్ అధ్యక్షతన నేడు క్యాబినెట్**

**హైదరాబాద్ , మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**



'దేశంలోను, రాష్ట్రంలోనూ కన్నతల్లిదండ్రులను పట్టించుకోని ఉదంతాలను చూస్తున్నాం.. అలా కన్నవారిని గాలికొదిలేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల పట్ల మా ప్రభుత్వం సీరియస్‌గా వ్యవహరించనుంది. వారి జీతాల్లోంచి ఎంతో కొంత తల్లిదండ్రుల ఖాతాల్లోకి జమయ్యే విధంగా విధానపరమైన నిర్ణయం తీసుకుంటాండ' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో చెప్పిన మాటలివి. ఆయన చెప్పిన ఈ అంశాన్ని సోమవారం నిర్వహించబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో సాయంత్రం 5 గంటలకు క్యాబినెట్ భేటీ కానుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లోంచి కనీసం 10 నుంచి 15 శాతం వరకు తల్లిదండ్రుల ఖాతాల్లో జమయ్యేలా విధానపరమైన నిర్ణయం తీసుకుంటే ఎలా ఉంటుందనే అంశంపై చర్చించనున్నారు.దీనికి మంత్రివర్గం ఆమోదముద్ర వేస్తేడ ఆ వెంటనే అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టనున్నారని సమాచారం. దీంతోపాటు 18 ఏండ్లలోపు పిల్లలను డిజిటల్ మీడియా నుంచి రక్షించేందుకు వీలుగా 'డిజిటల్ మీడియా నిరోధక, నియంత్రణ చట్టాన్ని' తీసుకురావాలనే అంశంపై క్యాబినెట్ చర్చించనుంది. ఇందుకు సంబంధించి వివిధ రాష్ట్రాలు అనుసరిస్తున్న పద్ధతులు, సాంకేతికాంశాలను పరిశీలించి విధి విధానాలు ఖరారు చేయటంపై మంత్రివర్గంలో చర్చించనున్నారు. రాష్ట్రంలో 'మత విద్వేష ప్రసంగాల నియంత్రణ'కు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై కూడా క్యాబినెట్ సమాలోచనలు చేయనుంది.

## రామాలయం కొట్టాల వీధిలో సిసి రోడ్డుకు భూమి పూజ చేసి, పనులను ప్రారంభించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి & మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్.



**పాములపాడు మార్చి 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో ఉన్న రామాలయం కొట్టాల వీధిలో సి.సి.రోడ్డుకు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి & మాజీ గ్రామ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్ నాయకులతో కలిసి భూమి పూజ చేసి, పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ & టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలోనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయన్నారు. నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంద్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య ల సహకారంతో దాదాపు 45 లక్షల వ్యయంతో, 7 సీ.సీ.రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధిలో అందరితో కలిసి పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బూత్ ఇన్చార్జి ఎల్.శివరాముడు, నాయకులు ఎల్.సురేష్, దేవరాజు, కే.శీను, సయ్యద్ బాషా, ఎల్.అఖిల్, కృష్ణన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

## టిడిపి పాములపాడు మండల బీసీ సెల్ అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్ భార్య ను పరామర్శించిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య



**పాములపాడు మార్చి 22 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన టిడిపి మండల బిసి సెల్ అధ్యక్షుడు-కంభం.మోహన్ గౌడ్ భార్య బ్రెయిన్ స్ట్రోక్ తో సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకొని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ & మండల కన్వీనర్ మాంద్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, నాయకులతో కలిసి వెలుగోడు పట్టణంలో ఉన్న వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది.కంభం మోహన్ గౌడ్ కుటుంబానికి ఆ దేవుడు ఎల్లవేళలా కాపాడాలని, మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ, మీరు ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, పాములపాడు ఆంధ్ర ప్రగతి రైతు సేవ సహకార పరపతి సంఘం చైర్మన్ సి.గోవిందు, నాయకులు ఎర్రగూడూరు హరినాథ రెడ్డి, శివ శంకర్ స్వామి, రుద్రవరం సురేష్, ఇస్కాల లింగస్వామి, మల్లీశ్వరరెడ్డి, ఆంజనేయులు, సంపత్, పుల్లన్న, శంకర్, పిఏ-మద్దిలేటి, సోషల్ మీడియా ప్రతినిధి ప్రవీణ్, వేంపెంట నెమలి రమణారెడ్డి, ఆదిరెడ్డి గంటా.రమేష్ అప్పరాల చంద్రశేఖర్ గౌడ్, శంకరాముల నాయక్, లెనిన్ బాబు, మల్లేష్ నాయుడు, జి.నాగేంద్ర, జనార్దన్ గౌడ్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జనం ముందుకు రావాలంటే భయం ఇంట్లో ఉండాలంటే బిడియం..

**- నేడు బిఆర్ నాయుడు పరిస్థితి..- భూమన కరుణాకర్ రెడ్డి ఘాటు విమర్శలు..**



**ఏపీ బ్యూరో, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో అంటకాగుతు న్నారని తిరుపతి మాజీ శాసనసభ్యులు, వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. బీఆర్ నాయుడును దూరంగా ఉంచినట్టు చంద్రబాబు నటించారని చెప్పుకొచ్చారు. వెంకటేశ్వర స్వామితో చంద్రబాబు నాటకాలు ఆడుతున్నారంటూ భూమన విమర్శించారు. గత కొద్ది రోజులు ముందు జరిగిన పరిణామాల నేపథ్యంలో బీఆర్ నాయుడును కింద స్థాయి ఉద్యోగులు కూడా చీదరించుకునే పరిస్థితి ఏర్పడిందని ఆయనకు కనీస గౌరవం కూడా ఇవ్వలేనట్టుగా దిగజారారని భూమన కరుణాకర్ రెడ్డి విమర్శలు చేశారు. ఆదివారం తిరుపతిలోని వైసీపీ కార్యాలయంలో భూమన కరుణాకర్ రెడ్డి మీడియాతో సంభాషించారు. 'తిరుమల పర్యటన సందర్భంగా బీఆర్ నాయుడును దూరంగా ఉంచినట్టు చంద్రబాబు నటించారని కార్యకర్తలతో కూడా నాటకాలు ఆడుతున్నారని బీఆర్ నాయుడుది కల్మష స్వభావమని చంద్రబాబు అన్నప్రసాదానికి వెళ్లే బీఆర్ నాయుడు నక్కి నక్కి ఉన్నారని ఇలా వ్యవహరించడంతో బీఆర్ నాయుడును కింద స్థాయి ఉద్యోగులు కూడా విలువివ్వరని నీతి మాలిన బీఆర్ నాయుడు నిస్సిగ్గుగా తిరుగుతున్నాడని బీఆర్ నాయుడును తీసేసి దేవాలయ ప్రతిష్ట కాపాడితే అర్థవంతంగా ఉండేదన్నారు. బీఆర్ నాయుడికి సిగ్గు ఉంటే వెంటనే రాజీనామా చేయాల్సిందేనని ఆయన పరిస్థితి చూస్తుంటే వీధిలో ఉండలేరు. ఇంట్లోకి రానివ్వరన్నట్టు బీఆర్ నాయుడు పరిస్థితి అయోమయంలో పడిందన్నారు. చంద్రబాబు, బీఆర్ నాయుడు ఇద్దరూ స్వామి వారి ద్రోహులేనని భూమన తేల్చేశారు. చంద్రబాబు ఓ కళంకితుడికి పదవి ఇచ్చారని అసమర్థుడని తేలిన తర్వాత కూడా బీఆర్ నాయుడు పదవి అంటిపెట్టుకున్నారని పవన కల్యాణనంద స్వాముల వారు కొండపై ప్రతీ రాయిని కడిగినా పాపం పోదని భూమన కరుణాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు..

## ఏపీలో భూముల మ్యుటేషన్ & 22ఎ తొలగింపుకు జీవో విడుదల..

**ఏపీ బ్యూరో, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఉన్న అడ్డంకులను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఏపీ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధీనంలో ఉన్న వేల ఎకరాల భూములకు సంబంధించి ఏళ్ల తరబడి నెలకొన్న మ్యుటేషన్ సమస్యలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు 51,603 ఎకరాల భూములను తక్షణమే రెవెన్యూ రికార్డుల్లో (వెబ్ ల్యాండ్) ఏపీఐఐసీ పేరుతో నమోదు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

**పరిశ్రమల స్థాపనకు మార్గం సుగమం..:** చాలా కాలంగా ఏపీఐఐసీ వద్ద ఉన్న భూములు రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా నమోదు కాకపోవడం వల్ల, కొత్తగా పరిశ్రమలు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలకు బ్యాంకు రుణాలు పొందడంలోనూ భూ బదలాయింపు ప్రక్రియలోనూ తీవ్ర ఇబ్బందులెదురవుతున్నాయి. దీనిని పరిగణంలోకి తీసుకున్న ప్రభుత్వం పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించేందుకు ఈ కీలక అడుగు వేసింది.

**22ఏ జాబితా నుంచి మినహాయింపు..**

మరో ప్రధానమైన అంశం ఏమిటంటే.. ఏపీఐఐసీ పరిధిలో ఉన్న సుమారు 70 వేల ఎకరాల ప్రభుత్వ భూములను నిషేధిత భూముల జాబితా (22ఏ) నుండి తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భూములు నిషేధిత జాబితాలో ఉండటం వల్ల పారిశ్రామిక అవసరాలకు వినియోగించుకోవడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో భూముల వినియోగంపై ఉన్న ఆంక్షలు తొలగిపోనున్నాయి. ఈ ప్రక్రియను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, అమలు విషయంలోనూ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. భూముల మ్యుటేషన్ , 22ఏ తొలగింపు ప్రక్రియను కేవలం 15 రోజుల్లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. యుద్ధ ప్రాతిపదికన ఈ మార్పులు చేయడం ద్వారా రాష్ట్రంలోకి భారీ పెట్టుబడులను ఆకర్షించవచ్చని ప్రభుత్వం యోచిస్తోంది..

# మత్స్యకారుల ఆధీనంలో ఉన్న తమిళ జాలర్ల బోట్లను అపహరించిందెవరు..!

**- జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వైసీపీ ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దారుణం..**

**- కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేరుగ మురళీధర్ ఆవేదన..**



**ఏపీ బ్యూరో, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** మత్స్యకారుల ఆధీనంలో ఉన్న తమిళ జాలర్ల బోట్లను వారికి చెప్పకుండా అపహరించడం వెనుక మంత్రి నారా లోకేష్, ఎంపీ బీదా మస్తాన్ రావు సహా టీడీపీ నాయకుల ప్రమేయముందనేది తోటయ్య వీడియోనే సాక్షిగా రుజువైందని, ఆ బోట్లను తక్షణం తెచ్చి యథాస్థానంలో ఉంచాలని నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం నెల్లూరు జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేరుగ మురళీధర్ లతో పాటు మత్స్యకార నాయకులతో కలిసి కాకాణి గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బోట్ల అపహరణకు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ వేదికగా మంత్రి కొల్లు రవీంద్ర ప్రణాళిక రూపొందించారని, దీనికి ముఖ్యమంత్రి సహా, మంత్రులు లోకేష్, కొల్లు రవీంద్ర, జిల్లా ఎస్పీ, కావలి డీఎస్పీ, సీఐ అందరూ సమాధానం చెప్పాలన్నారు. మత్స్యకారులకు వైయస్ఆర్ సీపీ అండగా నిలబడి పోరాడుతుందని, వైయస్ జగన్ సీఎం అయ్యాక ఈ కుట్రపై పూర్తిగా విచారణ జరిపి దాని వెనుక ఇంకా ఎవరెవరున్నారో కనుక్కొని వాళ్లందరినీ వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. మత్స్యకారుల కష్టాలను చూసి చలించిపోయి వారి కోసం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను ఏర్పాటు చేస్తే, కూటమి ప్రభుత్వం దాన్ని ప్రైవేటీకరించడం దారుణమన్నారు. ఫిషింగ్ హార్బర్ భూముల్లో 30 ఎకరాలు సాగర్ డిఫెన్స్‌కి కేటాయించడం మత్స్యకారుల కడుపుకొట్టడమేనని మండిపడ్డారు. మత్స్యకారులకు వైయస్ఆర్ సీపీ అండగా ఉంటుందని, వారి సమస్యల శాశ్వత పరిష్కారం కోసం త్వరలోనే సమావేశం నిర్వహించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త మేరుగ మురళీధర్ స్పష్టం చేశారు.

**టీడీపీ నాయకులే కుట్ర ..**

టీడీపీ నాయకులే కుట్ర చేసి తరలించారని కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నెల్లూరు జిల్లాలో మత్స్యకారుల పట్ల అత్యంత అమానుషంగా వ్యవహరిస్తోందని తమిళనాడు ప్రాంతం నుంచి వచ్చి మన జలాల్లోకి ప్రవేశించి మన మత్స్యసందపను దోచుకునిపోతున్న బోట్లను జాలర్లతో సహా మన మత్స్యకారులు ప్రాణాలకు తెగించి పట్టుకున్నారని 4 మెకనైజ్డ్ బోట్లను మన ఆధీనంలోనే ఉంచుకోవడం జరిగిందని అయితే తమిళ జాలర్లతో కుమ్మక్కైన టీడీపీ నాయకులు, మన వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహస్యంగా ఆ బోట్లను విడిపించేసారని ఇది రాజకీయాలకు అతీతంగా డీల్ చేయాల్సిన అతి సున్నితమైన ఈ అంశమని అందుకే మొన్న జువ్వలదిన్నె ప్రైవేటీకరణపై చేపట్టిన నిరసన సందర్భంగా కూడా ఈ విషయాన్ని వైయస్ఆర్ సీపీ నాయకులెవరూ ప్రస్తావించలేదని టీడీపీ నాయకుల సాయంతో పట్టుకెళ్లిన బోట్లను పోలీసుల సాయంతో తిరిగి యథాస్థానంలో తెచ్చి పెడతారని మూడు రోజులుగా చూస్తూనే ఉన్నామని కానీ దానికి భిన్నంగా వ్యవహరిస్తూ ఒకరిపైఒకరు చెప్పుకుంటూ మాకేమీ పట్టదన్నట్టు టీడీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

**వీడియో సాక్షిగా టీడీపీ కుట్ర బట్టబయలు..**

వీడియో సాక్షిగా టీడీపీ కుట్ర బట్టబయలు నిబంధనల ప్రకారం మెకనైజ్డ్ బోట్లతో 22.2 నాటికల్ మైళ్ల దూరంలో వేట కొనసాగించాలి. కానీ తమిళ జాలర్లు తీరప్రాంతం వరకూ వచ్చి మనవాళ్లు కట్టుకున్న వలలను తెంచి పడేసి, వారి మెకనైజ్డ్ బోట్లతో మన వారి బోట్లను ధ్వంసం చేసి మత్స్య సంపదని దోచుకెళ్లి పోతున్నారని కాకాణి గోవర్ధన్ రెడ్డి, రాంరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, మేరుగ మురళీధర్ ఆవేదన వ్యక్తం చేశారు..

# రాజంపేటలో అంబేద్కర్ భవన నిర్మాణానికి భూమిని కేటాయించాలని పోలం రెడ్డి విన్నపం.



**మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -** ప్రపంచ మేధావి బహుజనల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి రాజంపేటలో స్థలం కేటాయించాలని అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోలంరెడ్డి ఆదివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజును కోరారు ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు తన వంతు గా కృషి చేస్తానని అంబేద్కర్ సేవా సమితికి ఆయన హామీ ఇచ్చారు

కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. పేదల కోసం బడుగు బలహీన వర్గాలకోసం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని అటువంటి మహనీయుడు పేరుతో భవన నిర్మాణం చేయడం అందరికీ ఆదర్శమన్నారు. అంబేద్కర్ బాటలో కూటమి ప్రభుత్వం నడుస్తుందని, పేదరిక నిర్మూలన కోసం బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం అనేక కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేపడుతుందన్నారు. అధికారం, పదవులలో పేదలను అందలమెక్కించిన పార్టీ టీడీపీ అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనాలో భాగంగా ఏపీలో పేదరిక నిర్మూలన కోసం పీ4 వంటి మహత్త కార్యక్రమాలు చేపట్టి పేదరికాన్ని దూరం చేసేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం అంబేద్కర్ చూపించిన బాటలో నడుస్తూ..పేదల ఉన్నతికై వారి ఆర్థిక వృద్ధికై ప్రతినిత్యం పనిచేస్తుందని తెలిపారు. త్వరలోనే అంబేద్కర్ భవన నిర్మాణం ఏర్పాటు జరిగేలా చూస్తానని మాల మహానాడు నేతలకు ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు భరోసా ఇచ్చారు. అనంతరం బాస్ జన చైతన్య సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మరియు అడ్వకేట్ జల్లి నారాయణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశానికి ప్రజలకు అసమాన్యమైన సేవ చేశారని అలాంటి మహనీయుని పేరున భవన నిర్మాణం చేయడం ఎంతో ఉత్తమమని ఈ సందర్భంగా ఆయన జగన్మోహనరాజును ఆయన కోరారు

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగం సంజీవ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్,అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోలంరెడ్డి మల్లికార్జున, బహుజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూని లక్ష్మీనారాయణ, మాల మహానాడు రాయలసీమ ఉపాధ్యక్షులు కొమ్మ ఎల్లయ్య, బాస్ జన చైతన్య సేవా సమితి అధ్యక్షులు మరియు అడ్వకేట్ జల్లి నారాయణ ,అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకి చంద్రమోహన్ ,అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, నన్ను శీను మోడపోతుల పాపయ్య,వీ. రాము మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఆదినారాయణ పెంచలయ్య, దాసరి కళాధర్ రియల్ ఎస్టేట్ ఆవల జయరాం, ఆర్టీసీ నారాయణ పిల్లి చంద్రశేఖర్ బ్యాంకు రిటైడ మేనేజర్ టీచర్ నారాయణ, బ్రాహ్మణపల్లి శీను , తదితరులు పాల్గొన్నారు,

# ఓర్వకల్ ఎంఈఓ-1పై చర్యలు తీసుకోవాలి

**ఆర్‌పీఎస్‌ఎఫ్ డిమాండ్**



**ఓర్వకల్ ప్రతినిధి, మార్చి 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)** ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం స్థానిక నన్నూరు నందు నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది మాట్లాడుతూ,ఎటువంటినిబంధనలను పాటించకుండా పాఠశాలలకు అనుమతులు ఇచ్చిన ఓర్వకల్ ఎంఈఓ-1 వారిపై చర్యలు తీసుకోండి,ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది, ఓర్వకల్ ఎంఈఓ-1 వారు నిబంధనలు పాటించకుండా మండలంలోని హుసేనాపురం గ్రామంలో గల సిస్టర్ సుధా, రాయల్ ఎలిమెంటరీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు సరైన అనుమతులు లేకున్నా అనుమతి ఇచ్చిన ఎం ఈ ఒ -1 పై సమగ్రమైన విచారణ చేసి సస్పెండ్ చేయాలని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, ఆఫ్రిది లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేకుల షెడ్లలో, కూలడానికి సిద్ధంగా ఉన్న బిల్డింగులకు కాసులకు కక్కుర్తి పడి విద్యార్థుల భవిషత్తు గాలికొదిలేసికాల్వబుగ్గ లో రేకుల షెడ్ లో వున్న పాఠశాలకు అనుమతులివ్వడం నన్నూరు లో ఒక పాఠశాలను సందర్శించకుండానే రెన్యువల్ ఇవ్వడం ఈయన చేస్తున్న అవినీతికి నిదర్శనమని. అదేవిధంగా ఎంఈఓ-1 వారి పనిచేయుచున్న పాఠశాలలో మ్యాచ్ టీచర్ పెరాలసిస్ తో బాధపడుతున్నారు, ఈయన పాఠశాలకు వెళ్లడం లేదు విద్యార్థులు మాథ్స్ సిలబస్ పూర్తికాక ఇబ్బంది, పడుతున్నారు. ఇలాంటి సమస్యలు పాఠశాలలో అనేకమున్నప్పటికీ ఇలాంటివి పట్టనట్టు కేవలం ధనార్ధనే ధ్యేయంగా పనిచేస్తూ అవినీతికి పాల్పడుతున్నాడని .మామూలు మత్తులో ఎంఈఓ-1 వారు విద్యార్థులు ఏ ఇబ్బందులు పడిన నాకేంటి అన్నట్టు నేను మీకు అనుమతులు ఇస్తా ఏమైనా చేసుకోండి మీకు ఎవరు అడ్డు చెప్పినా నేను చూసుకుంటా అంటూ ప్రవేట్ స్కూల్ లతో కుమ్మక్కై ఇస్టానుసారంగావ్యవహారిస్తూ మండలంలో దందాలకు పాల్పడుతూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతూ ప్రతిదానికి ఒక రేటు పెడుతూ విద్యాశాఖ పరువు తీస్తున్నాడని. ఎం ఈ ఒ -1 వారిపై విచారనకు ఆదేశిస్తే అనేక రకమైన ఆర్థికపరమైన మోసాలు ఉన్నతాధికారులకు వివరిస్తామని తెలియజేశారు..అసలు ఓర్వకల్ మండలం విద్యా అధికారి కార్యాలయం లో ఎం జరుగుతుందో ఉన్నతాధికారులు చూడాలని వాస్తవాలు పరిశీలించి సదరు ఎంఈఓ -1 మీద విచారణ చేసి ఓర్వకల్ లో విద్యా వ్యవస్థలో చీడపురుగుగా మారిన ఆ అధికారి ని తక్షణమే విధులనుండి తొలగించి విద్యావ్యవస్థను కాపాడాలని జిల్లా విద్యా అధికారులు స్పందించాలని.ఓర్వకల్ ఎంఈఓ -1 వారి అవినీతి అక్రమాలపై జిల్లా అధికారులకు చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కలిసి వాస్తవాలు తెలియజేస్తామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దివాకర్ ప్రశాంత్ చిన్న తదితరులు పాల్గొన్నారు

# రూ.3.30కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం

## ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి -రూ. 4.10కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం





**రిపబ్లిక్ (విద్యుత్తు), మార్చి 22, రాప్తాడు**

రాప్తాడు నియోజకవర్గం కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో 3.30కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, ఎంపీలు హాజరయ్యారు. అనంతరం గ్రామస్థులు, పార్టీ శ్రేణులు కలిసి వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, నెమలివరం గ్రామాలకు సంబంధించి 3.30 కోట్లతో నిర్మించిన 33/11కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం రూ.5080 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు ఎంపీ పార్థసారథిని కలిసి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు రూ.100కోట్లు విడుదల

ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సబ్ స్టేషన్ రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపినట్టైందన్నారు. తిరుపతిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ సహకారంతో మన ప్రాంతానికి కావాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు తీసుకొస్తున్నామన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు మడకశిర, కుప్పం వరకు నీరు తీసుకెళ్లడం, హిందూపురంకు వెళ్లే కాలువ వెడల్పు, పేరూరు ప్రాజెక్టుకు నీరందించే కాల్వల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు రూ.100కోట్లు విడుదల చేస్తున్నారన్నారు.

### శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం

ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు, రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. నా గెలుపులో కీలకంగా ఉన్న ముత్తవకుంట్ల పంచాయతీ అంటే ఎంతో ఇష్టమని.. ఇక్కడ ఒకే రోజు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ మండలంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు సుమారు రూ. 20కోట్లతో సి.సి., బి.టి. రోడ్లు నిర్మించామన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించబోతున్నట్లు చెప్పారు. భానుకోట, వేపకుంట, మద్దలచెరువు, కేఎన్ పాళ్యం, శివపురం, శివపురం కొట్టాల గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్, చంద్రాచర్ల, దాదులూరు, కుర్లపల్లి, ఎగువతండా, దిగువ తండా లకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రైతులు కోరారన్నారు. పై రెండు ప్రాంతాలతోపాటు న్యామద్దల, మన్నీల, ఆలమూరు, సోమలదొడ్డి, బండమీదపల్లి గ్రామాలలో సబ్ స్టేషన్స్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపామని.. వాటితో పాటు ట్రాన్స్ ఫార్మర్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. తాజాగా ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశారన్నారు. త్వరలోనే 10లక్షల వరకు రాష్ట్రంలో కొత్త పింఛన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేపట్టిన కర్నూలు పోలీసులు

**చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక**

**నేర ప్రవృత్తి విడిచిపెట్టాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)** కర్నూలు జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కర్నూలు పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడత కలిగిన వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు వారికి సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి పూర్తిగా స్వస్తి పలకాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తూ, సమాజంలో బాధ్యతాయుతంగా జీవించాలని సూచనలు ఇచ్చారు. అలాగే, భవిష్యత్తులో ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని పోలీసులు స్పష్టం చేశారు.

# గోరుమాను కొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి





**బేతంచర్ల ప్రతినిధి, మార్చి 22,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో పర్యటించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి గారు ముందుగా గోరుమానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డి గారికి గజమాల తో ఘన స్వాగతం పలికారు అనంతరం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాసులు నిర్వహించిన గ్రామ దేవత సుంకులమ్మ దేవర కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి అందరిని ఆప్యాయంగా పలకరించారు ధైర్యంగా ఉండాలని ఏమన్నా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు . బుగ్గన అర్జున్ రెడ్డి వెంట ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, ఎంపీటీసీ మునీశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, సర్పంచులు చిట్టే వేణుగోపాల్ రెడ్డి, శ్రీరాములు, జయప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, పబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి ఎద్దులన్న, వైసిపి నాయకులు కాజా,గూని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, కేశవ నాయుడు, గోరుమానుకొండ నాయకులు తిరుపాలు, గోవిందు, భూపాల్, ఎస్ వెంకటేశ్వర్లు, సుంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు

# సర్వే పేరుతో రైతులకు అన్యాయం

## సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాలు..

**- రైతుల భూములు తగ్గించి చూపిస్తున్నారని ఆరోపణలు.. - కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**

కర్నూలు జిల్లాలో రైతుల భూముల రీ- సర్వే పేరుతో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే. జగనాథం కూటమి ప్రభుత్వాన్ని విమర్శించారు. రైతులకు తక్షణమే న్యాయం చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసనలు చేపడతామని కూటమి ప్రభుత్వానికి హెచ్చరించారు. ఆదివారం సిఆర్ భవన్‌లో రైతు సంఘం నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రీ - సర్వే ప్రక్రియ సిద్ధాంతంగా మంచిదే కానీ కొంత మంది అధికారులు రైతుల భూములను తక్కువగా చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తమ భూముల వివరాల కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొంత మంది అధికారులు ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని అవినీతికి పాల్పడుతున్నారని రైతు సంఘం నాయకులు ఆరోపించారు. పూర్వీకుల నుండి వచ్చిన భూములు ఇతరుల చేతికి వెళ్లిపోతున్నాయనే భయంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతంలో పాస్‌బుక్, ఆన్లైన్ రికార్డుల్లో ఉన్న ఎకరాల మేరకు భూములను సరిగా చూపించాలని, గట్లు, సరిహద్దులు సక్రమంగా ఉన్నప్పటికీ రీ - సర్వేలో తక్కువగా చూపించడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. సర్వే చేసిన అధికారులు సమస్యలను గ్రామాలకే మళ్లించి “మీరు మీలో పరిష్కరించుకోండని చెప్పడం తగదన్నారు. సమస్యలను అధికారులు స్వయంగా పరిష్కరించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా వంటి పథకాల లబ్ధి వివరాలు అధికారుల వద్ద స్పష్టంగా ఉన్నందున వాటి ఆధారంగా సరైన కొలతలు నిర్ధారించాలని సూచించారు. రైతుల వద్ద డబ్బులు తీసుకునే చర్యలు ఆపేయాలని ఎలాంటి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలు పరిష్కరించ కపోతే రాబోయే రోజుల్లో తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నగర సిపిఐ పార్టీ కార్యదర్శి పి. రామకృష్ణా రెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి డి. శ్రీనివాసరావు, కల్లూరు మండల కార్యదర్శి బి.బి. రాముడు, నగర కమ్యూనిస్టు పార్టీ సహాయ కార్యదర్శి సి. మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# వైద్యంతో వ్యాపారం వద్దు

## డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి




**ఉరవకొండ వైద్యం, మార్చి 22, (రిపబ్లిక్ న్యూస్):**

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనది. అందుకే మన పెద్దలు వైద్యో నారాయణో హరి అనేవారని పేర్కొన్నారు. అంటే వైద్యుడిని శ్రీమన్నారాయణుడితో పోల్చారన్నారు. సాక్షాత్ శ్రీమహావిష్ణువు తో పోల్చబడ్డ వైద్యం వ్యాపారం కాకూడదని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి సూచించారు. ఆదివారం ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఉదిరిపి కొండ గ్రామంలో జరిగిన రైతు టీవీ ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తనకు తగినంత డబ్బు, ఆస్తి ఉన్నా కూడా తాను పేదలకే ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. తన పేరుకు ముందు పది రూపాయలు డాక్టర్ గా తనకు మరొక పేరు లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. నలుగురిని నడిపించు నాన్నా.. అన్న తన తండ్రి మాటలు తనకు వేదంలా గుర్తుకొస్తాయని, తన తండ్రి చూపిన బాటలోనే నడుస్తున్నానన్నారు. వైద్యం అంటే ఓపిక వైద్యం అంటే వ్యాపారం కాదు తనకు ఓపిక ఎంతో ఉందని ఎంతమంది పేదలు తన వద్దకు వచ్చినా ఎంతో ఓర్పుతో వారి సమస్యలను పరిష్కారం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో పది రూపాయలకు వైద్యం అందిస్తూ పదిమంది ఆనందాన్ని తాను పొందుతున్నానన్నారు. వైద్య శిబిరంలో రే జూనియర్ ప్రసాద్ లతోపాటు ప్రతి ఒక్కరూ డాక్టర్ కోనంకి శ్రీధర్ చౌదరి చేస్తున్న వైద్య సేవలను కొనియాడారు. రైతుల ఆరోగ్యాన్ని బాగు చేయాలన్న సంకల్పంతో రైతు టీవీ చేపట్టిన వైద్య శిబిరాలకు తాను ఎంత దూరమైనా వెళ్తానన్నారు. కార్యక్రమంలో కూడేరు తెలుగుదేశం మండల నాయకులు జల్లిపల్లి చంద్ర, ముదిరిపి కొండ తెలుగుదేశం నాయకులు మహేష్, భాష బిజెపి నాయకులు విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా కానిస్టేబుళ్ల బదిలీల కౌన్సిలింగ్

## శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్






**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 22, పుట్టపర్తి**

పారదర్శకత, నిబంధనలే ప్రామాణికంగా తీసుకుని పోలీస్ సిబ్బంది సీనియార్టీ ఆధారంగా కానిస్టేబుళ్ల బదిలీలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో 190 మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లో ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సిలింగ్ కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు జిల్లా ఎస్.పి స్పష్టంగా వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి ఒక సబ్ డివిజన్ నుండి మరొక సబ్ డివిజన్ కు సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ యావత్తూ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఐపీఎస్ , ఏవో వేణుగోపాల్ ,స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటేశ్వర్లు, సూపరెంట్ నాగరాజు,డిపిఓ సిబ్బంది మస్తాన్, సూర్య తేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


**10 ఏళ్ల తర్వాత కలుసుకున్న కేశవరెడ్డి పాఠశాల 2016 బ్యాచ్ విద్యార్థులు గురువులకు సన్మానం**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**కర్నూలు నగరంలోని చిత్తారి వీధిలో ఉన్న కేశవరెడ్డి పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం నగరంలోని బీఎస్ కళ్యాణమండపంలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2016 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన సుమారు 50 మంది విద్యార్థులు పదేళ్ల అనంతరం మళ్లీ కలుసుకుని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పాఠశాల రోజుల్లోని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు శర్మ, మల్లికార్జున తదితరులు మాట్లాడి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు మయూర, సీతారామాంజనేయులు, రవళి మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యం కోసమే కవిత్వం





**అనంతపురం సాహిత్యం, మార్చి 22, (రిపబ్లిక్ న్యూస్):**

సామాజిక చైతన్యం కోసమే కవిత్వం రావాలని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ మానవతావాది, కవి.రచయిత తరిమెల.అమరనాథరెడ్డి అన్నారు. ప్రపంచ కవితా దినోత్సవ సందర్భంగా తెలుగు వెలుగు సాహిత్య, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అనంతపురము ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో తెలుగు వెలుగు అధ్యక్షులు టివి రెడ్డి అధ్యక్షతన కవి సమ్మేళనం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తరిమెల అమర్నాథ్ రెడ్డి విచ్చేశారు. కవులు తమ కవితలను గానం చేస్తూ అగ్రరాజ్యాల ఆధిపత్యం కోసం చేస్తున్న యుద్ధం ఎవరికోసం అని ప్రశ్నించారు. యుద్ధాల ద్వారా పడే ఆర్థిక భారం, సామాన్యుల జీవితాలను కల్లోలం చేస్తాయని భావాలను వ్యక్తీకరిస్తూ ,పర్యావరణం కాపాడుటలో కవులు కూడా స్పందించి మంచి కవిత్వం రావాలని కవులు పిలుపునిచ్చారు. కవి సమ్మేళనంలో కవులు షేక్ రియాజుద్దీన్ అహ్మద్, జూటూరు షరీఫ్, కోటిగారి వన్నప్ప, గోసల. నారాయణస్వామి, మధుర శ్రీ, గంగిరెడ్డి విశ్వనాథరెడ్డి,హరి కిషోర్, పురుషోత్తముడు, గుడిపాటి సూర్యనారాయణ ,హరి కిషోర్, నార్పల నాగవేణి, లక్ష్మీ శ్యామ్, శ్రీనివాసులు,ఆశ్రయ కృష్ణారెడ్డి, కేఎల్ఎన్ ప్రసాద్ తదితరులు తమ కవితలు వినిపించారు. అనంతరం శాలువా ,ప్రశంస పత్రాలతో కవులను టి.వి.రెడ్డి ఘనంగా సత్కరించారు.

## రైల్వే క్రీడా మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గుత్తి మార్చి 22 (రిపబ్లిక్ న్యూస్)**




గుత్తి పట్టణంలోని గుత్తి ఆర్ఎస్ రైల్వే క్రీడా మైదానము నందు క్రికెట్ పోటీలు. ఆదివారం ఉదయం నుంచి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు వారం రోజులు పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మహేశ్వర్ తెలియజేశారు ఈ క్రీడా పోటీలను అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ యుగంధర్ రెడ్డి, గుత్తి రైల్వే సీనియర్ డిఎమ్ఈ రమేష్, ఇనిస్ట్యూట్ సెక్రటరీ రసూల్ మరియు స్పాన్సర్స్ రమేష్,రాజా (వర్షన్ ఇంటీరియర్స్ ) ప్రారంభించారు.ఈ టోర్నీలో మొత్తం 15 జట్లు పాల్గొనాలననున్నాయి. మొదటి బహుమతి విన్నర్స్ కు 30 వేల రూపాయలు రన్నర్స్ కు, 20వేల రూపాయలతో పాటు ట్రోఫీలను అందజేయనున్నట్లు నిర్వాహకులు మహేశ్వర్, జోషి, రాఘవేంద్ర,చిన్న బాబులు తెలియజేశారు.

# ఇండక్షన్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ల వినియోగం పెంచండి

### గ్యాస్ వినియోగం తగ్గించే దిశగా ప్రత్యేక ప్రణాళిక అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశాలు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**

కర్నూలు జిల్లాలో వంట గ్యాస్ వినియోగాన్ని తగ్గిస్తూ ఇండక్షన్ స్టవ్‌లు, సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటి ప్రత్యామ్నాయ పరికరాలను ప్రజలు ఎక్కువగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.

ఆదివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఎల్పిజి గ్యాస్ అంశంపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్యాస్ కొరత ఏర్పడే పరిస్థితులు వచ్చినపుడు ప్రజల అవసరాలను తీర్చేందుకు ఇండక్షన్ స్టవ్‌లు, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ల సరఫరాపై ముందస్తు ప్రణాళిక ఉండాలని సూచించారు. హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఉన్న తయారీ సంస్థలు మరియు వాటి సరఫరా సామర్థ్యంపై వివరాలు సేకరించాలని కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజను ఆదేశించారు.

జిల్లాలో ఇంటింటికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా లేకపోవడంతో ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో వంట కోసం కిరోసిన్ వినియోగం ఎక్కువగా ఉండేదని, కిరోసిన్ స్టౌవ్‌ల



వివరాలను కూడా సేకరించి సిద్ధం చేయాలని సూచించారు. భవిష్యత్తులో ప్రభుత్వం కిరోసిన్ సరఫరా చేపడితే అవసరమైన డేటా అందుబాటులో ఉండాలని తెలిపారు.

గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టవ్‌ల పంపిణీకి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌కు సూచించారు. తదుపరి సమావేశానికి గ్యాస్ సరఫరా పరిస్థితులు, కొరత, తీసుకుంటున్న చర్యలు, పరికరాల ధరలు, లభ్యత, అవసరమైన బడ్జెట్ తదితర వివరాలతో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని




ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గ్యాస్ పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ వంట విధానాలపై వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డీపీవో భాస్కర్, డీసీఎస్ఓ రాజా రఘువీర్, ఆర్డీఓ సందీప్ కుమార్, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ డానియల్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్ఓ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎస్. సావిత్రి

### రోగులతో నేరుగా మాట్లాడి వైద్య సేవలపై ఆరా - ఉచిత వైద్యం, మందుల లభ్యతపై ప్రత్యేక దృష్టి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎస్. సావిత్రి (అడ్వకేట్) ఆదివారం ఉదయం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ని సందర్శించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను ఆమె స్వయంగా పరిశీలించి, రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందుల లభ్యత, వసతుల పరిస్థితిపై సమగ్రంగా అవగాహన పొందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై స్పందనలు తెలుసుకున్నారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతవరకు అందుతున్నాయో తెలుసుకునేందుకు ఆమె ప్రత్యేకంగా విచారణ చేశారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు సమాచారం.

ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ తరపున డాక్టర్ ఎం.వి. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరిండెంట్లు సావిత్రి భాయి, గౌరీ, హెచ్.డి.ఎస్ సభ్యుడు పి.టి. సాయి ప్రదీప్‌తో పాటు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేద రోగులకు సీఎం సహాయ నిధి భరోసా

### 22 మందికి రూ. 24.27 లక్షల చెక్కుల పంపిణీ -మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి తెలిపారు.ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె కార్యాలయంలో బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా పాణ్యం, నందికొట్కూరు, నంద్యాల, ఆళ్లగడ్డ, బనగానపల్లె, శ్రీశైలం, డోన్ నియోజకవర్గాలకు చెందిన మొత్తం 22 మంది బాధితులకు రూ. 24,27,015ల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణీ చేశారు.పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్న ఈ పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఒక పెద్ద ఆధారంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. అవసరమైన వారికి ఈ నిధి అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.ఈ సహాయం మంజూరు చేయించడంలో సహకరించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కు, అలాగే నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# సోషల్ మీడియా సైనికులకు ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి దిశా నిర్దేశం





**చిప్పగిరి, మార్చి, 22,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సోషల్ మీడియా సైనికులకు దిశనిర్దేశం చేశారు,ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి మాట్లాడుతూ మన నాయకుడు వైస్ జగన్ మోహన్ రెడ్డి బలం, బలగం సోషల్ మీడియా సైనికులే అని, సోషల్ మీడియా సైనికులకు ఎ సమస్య వచ్చిన నేను మీ వెంట ఉంటా అని ,ప్రతి గ్రామంలో ఉండే ప్రధాన సమస్యలు నీరు, రోడ్డుల గురించి సోషల్ మీడియా లోపెట్టాలన్నారు,కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికి ఎప్పుడు ప్రజలు తెలియజేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సైనికులది అని,రాబోయే రోజులో ప్రతి గ్రామం లో సోషల్ మీడియా వారియర్స్ తయారు చేయాలని అని,రాబోయే రోజులో మన వైస్సార్సీపీ పార్టీ లో కష్ట పడిన ప్రతి వ్యక్తికి న్యాయం చేస్తా అని తెలిపారు,యువనేత రాష్ట్ర యువజన విభాగ సెక్రెటరీ బూసినే చంద్రశేఖర్ మాట్లాడుతూ మనం అందరు కలిసికట్టుగా పనిచేసి మన నాయకుడు వైస్ జగన్మోహన్ రెడ్డినిముఖ్యమంత్రిని చెయ్యాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సైనికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### : చిప్పగిరి ఎస్సై సి.వి. నరసింహులు






**చిప్పగిరి, మార్చి, 22,( రిపబ్లిక్ న్యూస్ )**చిప్పగిరి మండల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో రౌడీషీటర్లకు ఎస్సై సి.వి. నరసింహులు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రౌడీషీటర్ల ప్రవర్తనను, ప్రస్తుత జీవనశైలిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా సహించేది లేదని స్పష్టం చేశారు,రౌడీషీటర్ల కదలికలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పాత కక్షలను,గొడవలను వీడి సామాన్య పౌరులుగా జీవించాలని, సమాజంలో మార్పు రావాలని సూచించారు. మండలంలో ప్రజలు ప్రశాంతంగా ఉండేలా చూడటం పోలీసుల ప్రథమ కర్తవ్యమని, దీనికి భంగం కలిగించే వారు ఎవరైనా సరే ఉపేక్షించబోమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను చెల్లింపుపై నగరపాలక సంస్థ ప్రత్యేక దృష్టి

### వడ్డీపై 50% రాయితీతో ప్రచారం వేగవంతం బాధ్యతాయుత పౌరులుగా ముందుకు రావాలని పిలుపు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**

కర్నూలు నగరంలో ఆస్తి పన్ను వసూళ్లను వేగవంతం చేయడానికి నగరపాలక సంస్థ చర్యలు ముమ్మరం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఈ నెల 31తో ముగియనున్న నేపథ్యంలో, పన్ను బకాయిలపై వడ్డీకి 50 శాతం రాయితీ ప్రకటించి పన్నుదారులకు ఊరటనిచ్చింది.ఈ నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నగరవ్యాప్తంగా ప్రత్యేక ప్రచారం చేపట్టింది. ఆదివారం ముఖ్య కూడళ్లలో "ఆలోచించండి.. బాధ్యతాయుతమైన పౌరుల్లారా..!" అనే సందేశంతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యపరుస్తోంది. "మీ ఎంపిక మీ భవిష్యత్తు" అంటూ నగరాభివృద్ధిలో భాగస్వామ్యమవ్వాలా? లేక సమాజంలో అగౌరవానికి గురవ్వాలా? అనే ఆలోచనాత్మక సందేశాలతో పన్ను చెల్లింపుపై ప్రజల్లో చైతన్యం తీసుకువస్తోంది.ప్రజలు బాధ్యతాయుతంగా పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ కోరారు.




# కొత్తూరు సుబ్బారాయుని సన్నిధిలో ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ పూజలు.

**పాణ్యం ప్రతినిధి.ప్రజారిపబ్లిక్ న్యూస్) మార్చి 22.**



ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఐపీఎస్ అధికారి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు ఆమెను పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటము, ప్రసాదము అందజేశారు ఈ కార్యక్రమంలో కుమారుడు, బంధువులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్



## హనుమంతురాయి చౌదరి మృతి పట్ల నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి - మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుత్తి మార్చి 22 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా కళ్యాణ్ దుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతురాయి చౌదరి మృతి పట్ల గుంతకల్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ నివాళులర్పించారు, ఆయన మాట్లాడుతూ టిడిపి కి ఆయన చేసిన సేవలు మరువలేమని అన్నారు మా అన్న సాయినాథ్ గౌడ్ హనుమంతరాయి చౌదరి కి మంచి అనుబంధం ఉందన్నారు, ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా వారి సొంత గ్రామంలో ఎర్రంపల్లి లో పలువురు టిడిపి నాయకులు నివాళులర్పించారు అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి గుత్తిమాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మోడీ శ్రీనివాస్ యాదవ్ గుత్తి మాజీ ఎంపీపీ వీరేష్ గుంతకల్ మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప పాల్గొన్నారు


## చిన్నారుల పట్ల శ్రద్ధ వహించాలి : గువ్వల రమేష్ రెడ్డి




**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 22 రిపబ్లిక్ న్యూస్** చిన్నారుల పట్ల అంగన్వాడీలు శ్రద్ధ వహించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని 29 ఏ చింతమకులపల్లి పంచాయతీ కాన్సాబ్ మెట్ట గ్రామంలో ఆయన అంగన్వాడి నూతన భవనాన్ని ప్రారంభించారు ప్రభుత్వం చిన్నారుల కోసం అనేక పథకాలు రూపొందించింది. అన్నారు రాష్ట్ర కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు డిసిఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు స్వచ్ఛమైన పౌష్టిక ఆహారం సరఫరా చేస్తున్నారని అన్నారు క్రమం తప్పకుండా సమయానికి పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను వివరించారు దీంతోపాటు గ్రామంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటుచేసిన ముస్లిం మైనార్టీల విందులో ఆయన పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు షావలి, షాజహాన్ బాషా, సాదిక్ బాషా హాజీజుల ,బావ జాన్, బోయకొండ సుబ్బు, అర్జున్ రాయల్, విజయభాస్కర్ రెడ్డి, ముని వెంకటప్ప ,సుబ్రహ్మణ్యం రెడ్డి, కుమార్ రెడ్డి ,పవన్ కుమార్, ముస్లిం మైనార్టీ సోదరులు, పాల్గొన్నారు.

## కొలింపల్లిలో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర - ఆకట్టుకున్న అలంకరణ





**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 22 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ కొలింపల్లిలో గంగ జాతరను కోలాహలంగా నిర్వహించారు రెండు రోజులపాటు జరిగిన జాతరలో పెళ్లి రోజున నడివీధిలో గల గ్రామదేవత అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు రాత్రంతా ఆలయం చుట్టూ గ్రామస్తులందరూ చేరుకొని వివిధ రకాల పూజలు నిర్వహించారు మహిళలు ప్రతి ఇంటి నుంచి దీపాలు తెచ్చి ఆరాధించారు అమ్మవారి ఆలయం వద్ద గ్రామస్తులుగా ఉండి బెంగళూరులో ఉన్నటువంటి శ్రీనివాసులు నిర్వహించిన అలంకరణ జాతరకే హైలైట్ గాని ఇచ్చింది ఆలయం ముందు కేవలం కొబ్బరి చెట్టు ఆకులు చెట్టు యొక్క కాండం వివిధ రకాలుగా నిర్వహించి ఆర్చిగా ఏర్పాటు చేశారు అంతేకాకుండా అమ్మవారి ముఖము వచ్చేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాడు దీంతో జాతరలో అమ్మవారి ఆర్చి కన్నుల పండుగ చేసింది ఇంతటి వైభవం తెచ్చిన శ్రీనివాసులను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు అమ్మవారిని చూసేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ



యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి.కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# అలరించిన సంఘమిత్ర బాలమేళా







**నంద్యాల మార్చ్ 22 (రిపబ్లిక్ న్యూస్) :**
సంఘమిత్ర సేవా సమితి, సేవా బస్తీల్లో, పాఠశాల విద్యార్థుల కొరకు, పాఠశాల సమయం తరువాత నిర్వహిస్తున్న అభ్యాసికల బాలమేల (వార్షికోత్సవం) స్థానిక ప్రథమ నంది కళ్యాణమండపంలో వైభవంగా నిర్వహించారుఆకలిగొన్న వాడికి సంతృప్తి కరంగా అన్నం పెట్టడం అన్నది చాలా గొప్ప విషయం. అందుకే ఆ దానాన్ని మహా దానం అన్నారు.దానికంటే విద్యా దానం గొప్పదెలా అయ్యిందంటే, ఒక్క పూట భోజనం పెడితే ఆరు గంటల తరువాత మళ్లీ ఆకలేస్తుంది. ఇంకెవరైనా దాత రాక పోతాడా అని దిక్కులు చూస్తాడు.
అదే ఆ అన్నం సంపాదించుకునే విద్యా దానం చేస్తే, జీవిత మంతా తన కడుపు నింపు కోవటమే కాదు, తన తోటి నలుగురికి ఉపాధి చూపి వారి కడుపులు కూడా నింప గలడు.మన సంఘమిత్ర సేవా సమితి మనందరి సహకారంతో ఎన్నో ఉదాత్తమైన సేవా కార్యక్రమాలతో పాటు, సేవా బస్తీల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు అభ్యాసికలు (ఉచిత ట్యూషన్ సెంటర్లు) ఏర్పాటు చేసి వారికి చదువుతో పాటు, తల్లి దండ్రులను, పెద్దలను, సమాజాన్ని, దేశాన్ని గౌరవించి, ప్రేమించే ఆదర్శవంతమైన సంస్కారాన్ని అందించి బస్తీ లలో ఉన్న విద్యార్థుల సర్వాంగీణ వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నది .వారు అక్కడ పొందిన సంస్కారాన్ని బాల మేళాలు ఏర్పాటు చేసి సమాజానికి పరిచయం చేయడం ఆనవాయితీ.సదరు కార్యక్రమం ఆదివారం ఉదయం గౌరవ అతిథుల జ్యోతి ప్రజ్వలన, అర్చన, మాలార్పణ, భగవాధ్వజ ఆవిష్కరణ తదుపరి సంఘమిత్ర ప్రారంభం నుండి చేపట్టిన అనేక సామాజిక సేవా కార్యక్రమాల ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభోత్సవం జరిగింది. అతిథులను సగౌరవంగా సంఘమిత్ర విద్యార్థుల ఘోష్ ప్రదర్శనతో వేదిక వద్దకు ఆహ్వానించడం జరిగింది.తదుపరి సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథి ప్రముఖ వ్యాపార వేత్త వంకదార శివప్రసాద్, లైఫ్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య, శ్రీ రామకృష్ణ విద్యాసంస్థల డీన్ గడ్డం ప్రగతి, ప్రముఖ వ్యవసాయ దారులు దేవన వెంకట రెడ్డి, ప్రధాన వక్త, క్షేత్ర సేవా ప్రముఖ్ మాన్య శ్రీ ఎక్కా చంద్ర శేఖర్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు. చిన్నారుల ప్రదర్శనలు సనాతన సంస్కృతీ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక సంపదను, పర్యావరణ పరిరక్షణ, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ కళలైన, కోలాటం, యోగచాప్ లాంటి కళలను, శాస్త్రీయ నృత్యాలను సభికులకు పరిచయం చేస్తూ ఆద్యంతం ఉల్లాసోత్సాహాలతో ఉర్రూత లూగించాయి.
ప్రధాన వక్త సందేశంలో ప్రభుత్వం కోట్ల బడ్జెట్ తో సంపూర్ణంగా చేయలేని ఎన్నో సామాజికోద్ధరణ కార్యక్రమాలను, సామాజిక భాగస్వామ్యంతో ఎన్నో రెట్లు విలువైన సామాజిక ఉద్ధరణ కార్యక్రమాలు చేయవచ్చని సేవా భారతి (సంఘమిత్ర) నిరూపించిందని తెలియ జేశారు. సంఘమిత్ర సాధించిన స్ఫూర్తిదాయకమైన విజయ గాథలను వివరించారు.
సదరు కార్యక్రమంలో సంఘ్ జ్యేష్ఠ కార్యకర్తలు, సంఘమిత్ర కార్యవర్గ సభ్యులు, హితైసులు, అభ్యాసికల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఆయా గ్రామాల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమం విజయం కోసం శ్రమించిన అభ్యాసికల ఉపాధ్యాయులను డాక్టర్ లక్ష్మీ సౌజన్య సత్కరించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు -సంజయ్ గాంధీ నగర్‌లో దివ్యాంగ సంఘాల కార్యాలయ ప్రారంభం**

**- ఉచిత బస్సు ప్రయాణం, ఉపాధి అవకాశాలపై హామీ**










**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 22)**
దివ్యాంగుల సాధికారత, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. నగరంలోని సంజయ్ గాంధీ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు విభిన్న ప్రతిభావంతుల యువసేన అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం "దివ్యాంగ శక్తి" పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాకుండా, భవిత కేంద్రాల ద్వారా విద్య, వైద్య సేవలు, స్వయం ఉపాధి కోసం ఆర్థిక సబ్సిడీలు అందిస్తున్నదని పేర్కొన్నారు.దివ్యాంగులు రాజకీయంగా ఎదగాలన్న లక్ష్యంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక కోటా ఏర్పాటు విషయంపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
తదనంతరం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భంగా, దివ్యాంగులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీఆర్ విగ్రహంతో పాటు మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు ఎంపీ నాగరాజు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడపూటి నారాయణ స్వామి, జిల్లా శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు, విభిన్న ప్రతిభావంతుల యువసేన అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కూటమి ప్రభుత్వ వైఖరిపై కేంద్రం ఆగ్రహం..

**- వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని సంకేతాలు.. - అదే జరిగితే వైసీపీ ఎమ్మెల్యేల చెడుగుడు ఖాయమని వైసీపీ శ్రేణుల భావన..**





**ఏపీ బ్యూరో, మార్చి 22 - (రిపబ్లిక్ న్యూస్) -**
ఆంధ్రప్రదేశ్‌లో 2024 ఎన్నికల తర్వాత 11 సీట్లు మాత్రమే గెలిచిన వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా రాదని కూటమి ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. దీనిపై వైసీపీ సభ్యులు తరచూ సభలో, కోర్టులో ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం కనీసం 10% (17-18) సీట్లు లేని పార్టీకి అధికారిక హోదా దక్కదని, అందుకే ఆ హోదా ఇచ్చే ప్రసక్తే లేదని పాలకపక్షం స్పష్టం చేసింది. సాధారణంగా సభలో 10 శాతం సీట్లు ఉంటేనే ప్రధాన ప్రతిపక్ష హోదా వస్తుంది. 175 స్థానాలకు గాను 11 మాత్రమే గెలిచిన వైసీపీకి ఆ అర్హత లేదని కూటమి ప్రభుత్వ నేతలు వాదిస్తున్నారు.

**వైసీపీ వాదన..**
ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రశ్నించే అవకాశం కల్పించాలని, ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని వైఎస్ జగన్, వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో, బయట ఆందోళనలు చేశారు. ఈ అంశంపై వైసీపీ కోర్టును కూడా ఆశ్రయించింది.

**కూటమి ప్రభుత్వం..**
వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదని, చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరిస్తామని ప్రభుత్వం, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తేల్చి చెప్పారు. ఈ విషయంలో వైసీపీ పదే పదే గొడవ చేయడం పట్ల విమర్శలు వచ్చాయి. ప్రస్తుతానికి అధికారికంగా ప్రతిపక్ష హోదా రాకపోయినా, అతిపెద్ద విపక్షంగా వైసీపీ సభలో తన వాదనను వినిపించేందుకు ప్రయత్నిస్తోంది.

**ఉగాది తర్వాత కేంద్రం పెద్దల నిర్ణయం..**
కూటమి ప్రభుత్వ వైఖరి పట్ల కేంద్రం అసంతృప్తితో ఉందని బోగట్టా. ఉగాది తర్వాత వైయస్ఆర్ సీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని కేంద్రం యోచిస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో అక్రమ కేసులు, దాడులు పెరుగుతున్నాయని, శాంతి భద్రతలు క్షీణించాయని వైసీపీ నేతలు కేంద్ర పెద్దల వద్ద మొరపెట్టుకున్నారు. దానికి కేంద్ర పెద్దలు భరోసా ఇస్తూ మీకు అండగా మేమున్నామని అన్ని సర్దుకుంటాయని చెప్పినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా పంచుతోందని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి వైసీపీ పార్లమెంట్ సభ్యులు పిల్ వేశారు. డ్రగ్స్ కేసులో చిక్కుకున్న టీడీపీ ఎంపీకి నోటీసులు జారీ చేయడం, సొంత సామాజికవర్గ నేతల విషయంలో బాబు ద్వంద్వ వైఖరిపీ వైసీపీ శ్రేణులు మండిపడు తున్నారు. విశాఖలో విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు కారుచౌకగా దారాదత్తం చేస్తున్నారని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సంబంధాలు బాగున్నా, పెండింగ్ సమస్యలపై విభేదాలను పరిష్కరించాలని వైసీపీ పట్టుబడుతోంది.

## కల్కి-2' సినిమాతో.. ఒకప్పటి స్టార్ హీరో రీ ఎంట్రీ



ప్రభాస్ హీరోగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'కల్కి 2898ఎఢి'. ఈ సినిమా సీక్వెల్ కోసం సినీ ప్రేక్షకులు అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పనులు జరుగుతున్నాయి. ప్రభాస్ లేకుండానే కొన్ని సీన్స్‌ని తెరకెక్కిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దుల్కర్ సల్మాన్ వంటి స్టార్స్‌తో భాగమైన సీన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. తాజాగా ఈ మూవీలో మరో స్టార్ హీరో భాగమయ్యాడని తెలుస్తోంది. హైదరాబాద్‌లో కొనసాగుతున్న కల్కి-2 షూటింగ్ సెట్స్‌లోకి ప్రముఖ హీరో జె.డి.చక్రవర్తి కూడా ఎంట్రీ ఇచ్చినట్లు సమాచారం. అయితే, ఈ విషయం గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ మూవీలో ఆయన ప్రధానమైన పాత్రలో కనిపించనున్నారట. అతి త్వరలో ప్రభాస్ కూడా ఈ సెట్స్‌లో ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కాగా, ఈ చిత్రం నుంచి ఇప్పటికే దీపికా పదుకొనే తప్పుకున్న విషయం తెలిసిందే. ఆమె స్థానంలో మరో హీరోయిన్‌ని తీసుకోనున్నారు.


## రామ్ చరణ్ 'పెద్ది'లో మృణాల్ ఠాకూర్ ఐటమ్ సాంగ్..?



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, డైరెక్టర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమాపై ఓ ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలోని ఓ ప్రత్యేక గీతంలో ప్రముఖ నటి మృణాల్ ఠాకూర్ కనిపించనున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో జోరుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ స్పెషల్ సాంగ్‌లో మృణాల్‌తో పాటు మరో ఇద్దరు హీరోయిన్లు కూడా ఉంటారని కొందరు అంటుండగా, కేవలం ఆమె మాత్రమే ఉంటుందని మరికొన్ని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం 'పెద్ది' చివరి దశ షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులతో శరవేగంగా ముందుకు సాగుతోంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ వంటి సీనియర్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## మూడ్రోజుల్లోనే 500 కోట్లు...

### బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'ధురంధర్ 2'



ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన స్పై థ్రిల్లర్ 'ధురంధర్ 2' బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఈ సినిమా విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 500 కోట్ల మార్కును దాటి సంచలనం సృష్టించింది. ముఖ్యంగా మూడో రోజైన శనివారం నాడు వసూళ్లు భారీగా పుంజుకోవడంతో ఈ చిత్రం ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరుస్తోంది. భారత్‌లో ఈ సినిమా వసూళ్ల వివరాలు పరిశీలిస్తే... శాక్‌నిల్క్ (ఝుఎఅఅశ్రీని) నివేదిక ప్రకారం శనివారం ఒక్కరోజే రూ. 113 కోట్ల నెట్ వసూళ్లు రాబట్టింది. గురువారం (మొదటి రోజు) రూ. 102.55 కోట్లు, శుక్రవారం (రెండో రోజు) రూ. 80.72 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, మూడో రోజు భారీ వృద్ధితో మొత్తం మూడు రోజుల దేశీయ నెట్ వసూళ్లను రూ. 296.27 కోట్లకు చేర్చింది.దేశంలోనే కాకుండా విదేశాల్లోనూ 'ధురంధర్ 2' తన హవా చూపిస్తోంది. ఓవర్సీస్‌లో సుమారు రూ. 96.50 కోట్ల గ్రాస్ వసూలు చేయడంతో మొత్తం గ్లోబల్ కలెక్షన్లు రూ. 501.04 కోట్లకు చేరాయి. ముఖ్యంగా నార్త్ అమెరికా (యూఎస్ఏ, కెనడా)లో భారతీయ సినిమాల్లో అత్యంత భారీ స్థాయిలో విడుదలైన చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. అక్కడ ఏకంగా 4,405 షోలలో ప్రదర్శితమవుతోంది. మూడో రోజు అడ్వాన్స్ సేల్స్ రూపంలోనే 2 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడై రూ. 23.70 కోట్లు వసూలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి.ప్రస్తుత వసూళ్ల వేగాన్ని బట్టి చూస్తే, ఈ చిత్రం అంతిమంగా రూ. 2000 కోట్ల క్లబ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. శాక్‌నిల్క్ సమాచారం ప్రకారం, ప్రస్తుతం ఈ క్లబ్‌లో 'దంగల్' (రూ. 2070 కోట్లు) మాత్రమే ఉంది. ఈ క్రమంలో 'ధురంధర్ 2'... 'జవాన్', 'కేజీఎఫ్ 2', 'బాహుబలి 2', అలాగే సిరీస్‌లోని మొదటి భాగమైన 'ధురంధర్' (రూ. 1307.35 కోట్లు) రికార్డులను అధిగమించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## గోల్డ్ స్మగ్లింగ్: రూ.2 కోట్లు మోసపోయిన కన్నడ నటి రన్యా రావు!



కన్నడ చిత్ర పరిశ్రమను కుదిపేసిన గోల్డ్ స్మగ్లింగ్ కేసులో నిందితురాలైన నటి రన్యా రావుకు సంబంధించి ఓ విస్తుపోయే నిజం బయటపడింది. అక్రమ మార్గంలో కోట్లు సంపాదించాలని స్మగ్లింగ్ మొదలుపెట్టిన ఆమె, అదే ప్రయత్నంలో ఏజెంట్ చేతిలో మోసపోయి రూ.2 కోట్లు నష్టపోయినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణలో వెల్లడైంది.
తక్కువ ధరకు నేరుగా ఆఫ్రికా గనుల నుంచి బంగారం కొనుగోలు చేయాలని రన్యా ప్లాన్ చేసింది. ఇందుకోసం 'బెన్' అనే ఉగాండా ఏజెంట్‌ను నమ్మింది. అయితే, ఆ ఏజెంట్ ఆమె నుంచి రూ.2 కోట్లు తీసుకుని, బంగారం ఇవ్వకుండా మోసం చేశాడు.
ఆఫ్రికాలో మోసపోయిన తర్వాత, రన్యా తన పంథా మార్చింది. దుబాయ్ మార్కెట్లో బంగారం కొని భారత్‌కు అక్రమంగా తరలించడం ప్రారంభించింది. తన సవతి తండ్రి సీనియర్ పోలీస్ అధికారి (ఏడీజీపీ) కావడంతో ఎయిర్‌పోర్టులో లభించే 'ప్రొటోకాల్' సౌకర్యాన్ని దుర్వినియోగం చేసింది. దీని ద్వారా కస్టమ్స్ అధికారుల కళ్లుగప్పి సులభంగా తప్పించుకునేది. 2024 మార్చి నుంచి 2025 మార్చి మధ్య కేవలం ఏడాది కాలంలోనే ఆమె 15 సార్లు దుబాయ్ వెళ్లివచ్చినట్లు అధికారులు గుర్తించారు. ఈ పర్యటనల్లో సుమారు 127 కిలోల బంగారాన్ని స్మగ్లింగ్ చేసినట్లు ఈడీ తన ఛార్జ్ షీట్‌లో పేర్కొంది. దీని విలువ సుమారు రూ.102 కోట్లు ఉంటుందని అంచనా.ప్రస్తుతం ఈ కేసులో రన్యా రావు బెంగళూరు సెంట్రల్ జైలులో ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) ఆమెకు సుమారు రూ.102.55 కోట్ల భారీ జరిమానా విధించింది. ఈ కేసులో ఆమె తండ్రి పాత్రపై కూడా అంతర్గత విచారణ కొనసాగుతోంది.

## ఇండియా మొత్తం గర్వపడే సినిమా తీశాం..

### 'బైకర్' ఈవెంట్‌లో శర్వానంద్ టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానం



టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన 'బైకర్' సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. లేటెస్ట్ గా సినిమా ట్రైలర్ ను రిలీజ్ చేయగా పాజిటివ్ రెస్పాన్స్ ని అందుకుంటోంది. ఇక ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్‌తో పాటు ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బన్నీ వాసు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శర్వానంద్ మాట్లాడుతూ.. గతంలో తాను 'నారీ నారీ నడుమ మురారి' అని చెప్పి హిట్ కొట్టానని, ఇప్పుడు మళ్ళీ చెబుతున్నానని, ఈ 'బైకర్' తో బంపర్ బ్లాక్ బస్టర్ కొట్టడం ఖాయమని చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పారు. కేవలం తెలుగులోనే కాకుండా ఇండియా మొత్తం మాట్లాడుకునే ఒక గొప్ప సినిమాను తీశామని శర్వా ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాలో శర్వానంద్ తండ్రి పాత్రలో నటిస్తున్న యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దాదాపు రెండేళ్ల గ్యాప్ తర్వాత తనకు ఈ కథ బాగా నచ్చిందని, సెకండ్ హీరో పాత్ర అయినా సరే అడ్జస్ట్ అయిపోయి చేస్తున్నానని చెప్పారు. "నా కోసం మంచి క్యారెక్టర్లు ఉంటే తీసుకురండి, నేను చేయడానికి సిద్ధంగా ఉన్నాను" అంటూ ఇతర దర్శకులకు విజ్ఞప్తి చేశారు. శర్వానంద్, యూవీ క్రియేషన్స్ తనను ఒక హీరోలాగే గౌరవించారని, ఈ సినిమాలో ఉండే ఎమోషన్ అందరినీ కదిలిస్తుందని రాజశేఖర్ పేర్కొన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ డైరెక్టర్ అభిలాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. తను అనుకున్న పాయింట్‌ను స్క్రీన్ మీద చాలా అద్భుతంగా ప్రెజెంట్ చేశాడని, ముఖ్యంగా విజువల్స్ రేసింగ్ సీన్లు హై రేంజ్ లో ఉన్నాయని మెచ్చుకున్నారు. శర్వానంద్ మేకోవర్ చూసి తాను షాక్ అయ్యానని, రాజశేఖర్ గారు ఒక కోచ్‌గా, తండ్రిగా ఈ సినిమాలో ప్రాణం పోశారని చెప్పారు. ఏప్రిల్ 3న విడుదల కాబోతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఒక కొత్త థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఈ సినిమా మేకింగ్ గురించి కొన్ని వివరాలు షేర్ చేసుకున్నారు. ఈ కథ 1990, 2000 కాలానికి సంబంధించిన రెండు వేర్వేరు టైమ్ లైన్స్‌లో సాగుతుందని, ఆ కాలం నాటి బైక్స్ వాతావరణాన్ని రీ క్రియేట్ చేయడం కోసం చాలా కష్టపడ్డామని చెప్పారు. కేవలం రేసింగ్ మాత్రమే కాకుండా, ప్రతి రేసు వెనుక ఒక బలమైన ఎమోషన్ ఉంటుందని, అదే ఈ సినిమాకు ప్రాణమని వివరించారు. శర్వానంద్ తన పాత్ర కోసం ఫిజికల్‌గా చాలా కష్టపడ్డారని, ఆయన ట్రాన్స్‌ఫర్మేషన్ చూసి అందరూ ఆశ్చర్యపోతారని అభిలాష్ తెలిపారు. బన్నీ వాసు, మాళవిక నాయర్ కూడా ఈ వేడుకలో సందడి చేశారు. యూవీ క్రియేషన్స్ అంటే తన సొంత సంస్థ లాంటిదని, ఈ సినిమా సెకండ్ హాఫ్ చూసిన తన మిత్రులు అదిరిపోయిందని చెప్పారని బన్నీ వాసు వెల్లడించారు. ఇక మాళవిక నాయర్ మాట్లాడుతూ.. రాజశేఖర్ గారితో కలిసి పనిచేయడం ఒక మంచి అనుభవమని, ట్రైలర్‌లో చూసింది కొంచెమేనని, సినిమాలో ఇంకా చాలా షాకింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ జిబ్రాన్, డీఓపీ యువరాజ్ కూడా సినిమా అవుట్‌పుట్ పట్ల చాలా సంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. ఇక 'బైకర్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో లెవల్‌కు తీసుకెళ్లింది. ఇండియాలోనే ఫస్ట్ టైమ్ మోటోక్రాస్ రేసింగ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టెక్నికల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ఉందని మేకర్స్ మాటలను బట్టి తెలుస్తోంది. ముఖ్యంగా సౌండ్ డిజైన్ ఆర్ఆర్ గురించి ఇండస్ట్రీలో ఇప్పటికే పాజిటివ్ చర్చ జరుగుతోంది. ఇక ఏప్రిల్ 3న ఈ రేసింగ్ డ్రామా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# లయన్స్ క్లబ్ చలివేంద్రం ప్రారంభం

. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన డాక్టర్ జి. రవి కృష్ణ.


. లయన్స్ క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం: నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు




**నంద్యాల మార్చి 22 (రిపబ్లిక్ న్యూస్) :**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని బాలాజీ కాంప్లెక్స్ లో కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ చలివేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, సోమేశుల నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చల్లటి నీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడడం అవసరమన్నారు. అనవసరంగా నీటిని వృధా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రాణాధారమైన నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షు లు చంద్రమోహన్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, కళారాధన సభ్యుడు శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమ కెరటం శ్రీ చైతన్య గంగిరెడ్డి గారికి నివాళులు..

**గంగిరెడ్డి ఆశయ సాధనకు పునరంకితం అవుదాం -రాయలసీమ సాగునీటి సాధన సమితి.**






**నంద్యాల మార్చి 22 (రిపబ్లిక్ న్యూస్) :** అనంతపురం జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి, సాగునీటి ఉద్యమకారుడు చైతన్య గంగిరెడ్డి అకాల మరణం రాయలసీమకు తీరని లోటని వక్తలు పేర్కొన్నారు.నంద్యాలలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలో సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సంస్మరణ సభలో కార్యవర్గ సభ్యులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.వక్తలు మాట్లాడుతూ, రాయలసీమ సాగునీటి హక్కుల సాధనలో ఆయన చూపిన దృఢ సంకల్పం, నిబద్ధత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నీటి హక్కుల అమలు దిశగా పునరంకితం అవుదామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో యర్రం శంకర రెడ్డి, ఏర్వ రామ చంద్రా రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వర రెడ్డి, మహబూబ్ బాషా, పట్నం రాముడు, రాఘవేంద్ర, అసదుల్లా మియా, నిట్టూరి సుధాకర రావు తదితరులు పాల్గొన్నారు.

---




# పారిశుద్ధ్యం విష జ్వరాలకు నిలయం

- ▸అధికారులు ప్రజల ప్రాణాలతో చలగాటం
- ▸కాలువలలో మురుగునీరు సైతం
- ▸దుర్వాసన దంచికొడుతున్న వైనం
- ▸దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజానీకం
- ▸కమిషనర్ పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలి

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 22, అనంతపురం**

నగరంలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా పతనం కావడంతో విష జ్వరాలకు నిలయంగా మారిందని చెప్పవచ్చు. దీనికి తోడు ఎక్కడ చూసినా చెత్త గుట్టలు, మూసుకుపోయిన కాలువలు, వారాల తరబడి నిలిచిపోయిన మురుగునీరు పరిసరాలను దుర్వాసనతో నింపేస్తున్నాయి. రోడ్లపై నడవాలంటే ఆ దుర్వాసనకు ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాలువలు శుభ్రం చేయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దోమలకు పెంపక కేంద్రాలుగా మారిపోయాయి. రాత్రి వేళల్లో దోమల కాటుకు ప్రజలు బలవుతున్నారు. దీంతో చిన్న పిల్లలు, వృద్ధులు అనేక రోగాల బారిన పడుతున్నారు. దోమల కాటు ఎక్కువ అవ్వడంతో రాత్రి సమయాల్లో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంది. దీంతో దోమల బెడదతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.ఇప్పటికే పట్టణంలో పలుచోట్ల వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా లక్షణాలతో ప్రజలు ఆస్పత్రుల బాట పడుతున్నారు. విషజ్వరాలు విస్తరించే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నప్పటికీ పారిశుధ్య శాఖ మాత్రం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోవడం లేదు. అందులో భాగంగా పెద్ద ఎత్తున ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చెత్తను సకాలంలో తరలించకపోవడం, కాలువలను శుభ్రం చేయకపోవడం, దోమల నివారణ మందులు పిచికారీ చేయకపోవడం వంటి వాటిపై అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. దీంతో అధికారులు పట్టించుకోకపోవడం వెనుక నిర్లక్ష్యమో..లేక అవినీతిమయమో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## దుర్వాసనకు కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంది

సూర్య నగర్ 80 ఫీట్ రోడ్ లో చెత్త కుండీల వద్ద చెత్తను ఇష్టం వచ్చినట్లు పడేశారు. కుండీలలో వేయాల్సిన చెత్త వాటిలో వేయకుండా రోడ్లపైనే వేయడంతో అటుగా వెళ్లే వాహనచోదకులకు, అటుగా వెళ్లే ప్రజలకు దుర్గంధం రావడంతో ముక్కులు మూసుకుని పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. చెత్త కుప్పలు దుర్వాసనను వెదజల్లు తున్నప్పటికీ కూడా పారిశుద్ధ కార్మికులు వాటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సి ఉంది. అయితే బ్లీచింగ్ పౌడర్ దేవుడు ఎరుగ, చెత్తకుండీల ముంగిట శుభ్రపరచాల్సి ఉంది. అలా కాకుండా ఇవేవీ చూసీచూడనట్లు అధికారులు వ్యవహరించడం ఎంతవరకు సమంజసం. కార్మికులకు పని వేళల్లో మాస్క్ లు, హ్యాండ్ బ్లౌజ్ లు , షూలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ కూడా అధికారులు అందజేయకపోవడంతో పారిశుద్ధ కార్మికులు వట్టి చేతులతోనే పనులను చేస్తుండడం గమనార్హం. కార్మికులు అనారోగ్యలపాలై అది ఇంకా ప్రమాదం అయితే అధికారులు బాధ్యత వహిస్తారా అన్నది ప్రశ్నర్థికంగానే మిగిలింది. పారిశుధ్య కార్మికులు దుర్వాసనకు ఊపిరితిత్తులు, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు రావడంతో పాటు కిడ్నీలు చెడిపోయే ప్రమాదం ఉంది. ప్రమాదవశాత్తు ఇలాంటి సంఘటన ఏదైనా జరిగితే శానిటేషన్ అధికారులు, నగర కమిషనర్ బాధ్యత వహిస్తారా...పారిశుధ్య కార్మికుల పట్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడం ఎంతవరకు సమంజసం. పారిశుధ్య కార్మికులకు శానిటేషన్ ఇచ్చి వారితో పారిశుద్ధ పనులు చేయించాల్సి ఉంది. ఇవేవీ కూడా తనకు పట్టనట్లు నగర కమిషనర్ వ్యవహరిస్తుండడం భావ్యమేనా..

## నగరంలో పారిశుద్ధం కుప్పలు తెప్పలుగా దర్శనం

కమలానగర్ డిసిఎంఎస్ రోడ్డులో చివర ఉన్న శ్రీకంఠం వెళ్లే మలుపు వద్ద మురికి కాలువ ఓపెన్ గా ఉండడంతో ద్విచక్ర వాహనాల దారులు మలుపులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కాలువలో పడే అవకాశం ఉంది. అధికారులు వాటిపై దృష్టి పెట్టాల్సిన అవసరమా ఎంతైనా ఉంది. అయితే మురికి కాలువలు ఓపెన్ గా ఉండడంతో దుర్గంధం వల్లనగర ప్రజలకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆ దుర్వాసన కే సచ్చేంత భయమేస్తోంది. నగరంలో పారిశుద్ధం కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్నాయి. టవర్ క్లాక్ కూరగాయలు మార్కెట్ వద్ద చెత్త కుప్ప అక్కడే ఉండడంతో కూరగాయల వ్యాపారస్తులు చెత్త కుప్ప నుంచి వచ్చే చెడువాసనను పీల్చలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సప్తగిరి సర్కిల్ మేడ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న భాష హోటల్ కు వెళ్లే దారిలో నల్లపరెడ్డి కాంప్లెక్స్ ముందు చెత్తకుప్ప ఉండడంతో దుర్వాసన రావడంతో వ్యాపారస్తులు, పలు దుకాణాల నిర్వాహకులు, ఆ ప్రదేశంలో వెళ్లే ప్రజలు ముక్కున వేలేసుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. పారిశుద్ధ కార్మికులు చెడువాసన వచ్చే ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లాల్సిన అవసరం ఉంది. దుర్వాసనకు నగర ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉంది. అదే కమలానగర్లోని జే కే మార్కెటింగ్ షాప్ కు వెళ్లే కూడలి మలుపులో మురికి కాలువలు నిండిపోవడంతో దుర్భర వాసన వస్తోంది. ఆ మలుపులో భారీ మురికి కాలువ ఓపెన్ గా ఉండడంతో ప్రమాదవశాత్తు వాహన చోదకులు ఆ కాలువలో పడే ప్రమాదం ఉంది. ఇలా నగరంలో అనేకచోట్ల వీధుల మలుపులలో పెద్ద కాలువలు ఓపెన్ గా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదవశాత్తు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. అధికారులు వీటిపై దృష్టి పెట్టి వాటిపై సిమెంట్ పలకలు లాంటివి మురికి కాలువలపై ఏర్పాటు చేసినట్లయితే ప్రమాదాలు కొంతైనా అరికట్టవచ్చునే చెప్పవచ్చు.

## నగరపాలక సంస్థ ముందున్న కాలువను శుభ్రపరచండి

నగరం నడిబొడ్డున ఏకంగా దత్త సాయి మందిరం నుంచి నగరపాలక సంస్థ ముందు వరకు ఉన్న మురికి కాలువలో చెత్త పేరుకుపోయి, కాలువలు మట్టితో నిండి ఉన్నాయి. నెలల తరబడి ఆ కాలువ అలాగే ఉంది. ఆ కాలువను శుభ్రపరిచే నాధుడే కరువయ్యాడు. ఏకంగా దత్త సాయి మందిరం నుంచి నగర కార్పొరేషన్ వరకు ఉన్న కాలువను ఏ మాత్రం పూడికతీతను తీయకుండా అలాగే వదిలేయడంతో కాలువ మొత్తం మట్టితో పేరుకుపోయింది. నగర కార్పోరేషన్ ముందు ఉన్న కాలువనే పట్టించుకునే నాధుడే నగరపాలక సంస్థలో లేడు. కనీసం ఇప్పటికైనా అధికారులారా మేల్కోండి. నగరపాలక సంస్థ ముందున్న కాలువను శుభ్రపరచండి. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారస్తులు ఆ దుర్వాసనకు వ్యాపారాలు జరగక లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా పట్టించుకోండి కాలువ పూడికను తీయించండి. స్ట్రీట్ ఫుడ్ వ్యాపారస్తులకు వెన్నుగా నిలవండి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని నగరపాలక సంస్థ ముందున్న కాలువ పూడికతీతను తీసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉంది. అయితే మరీ ముఖ్యంగా దత్త సాయి మందిరానికి అనేకమంది ఆధ్యాత్మిక చింతన కోసం వచ్చే భక్తులకు ఈ కాలువ దుర్వాసన తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుండడం గమనార్హం. కె ఎస్ ఆర్ విద్యార్థినులు కూడా కాలువ మురికి వాసనకు ఇబ్బందులు పడడమే కాక తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు. అందులో భాగంగా సాయంత్రం వేళల్లో రద్దీగా ఉన్న ఆ ప్రదేశంలో సాయంత్రం వేళల్లో స్ట్రీట్ ఫుడ్ వాహనాలు అధిక సంఖ్యలో అక్కడ వ్యాపారాలు నిర్వహిస్తున్నాయి. అయితే స్ట్రీట్ ఫుడ్ తినే వారు ఆ చెడువాసన పీలుస్తూనే తినాల్సిన దుస్థితి నెలకొంది. మురికి కాల్వలను శుభ్రపరచకపోవడంతో భయంకరమైన చెడువాసన రావడంతో వ్యాపారస్తులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వారి ఆదాయానికి భారీగా గండి పడుతోంది. నగరపాలక సంస్థకేమో రుసుము చెల్లించినప్పటికీ కూడా... రుసుమనేది ఇక్కడ ప్రధాన అంశం కాదు అనే చెప్పవచ్చు కాని... కచ్చితంగా రుసుము వసూలు చేసే వాటి మీద ఉన్న శ్రద్ధ అధికారులకు మురుగు కాలువలను శుభ్రపరిచే వాటి మీద శ్రద్ధ ఎందుకు ఉండదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. కాలువ మొత్తం చెత్తతోనే నిండిపోయి ఉండడంతో వర్షపు నీరు పారడానికి వీలు లేకోకుండా పోతోంది. చెత్త మాత్రమే కాకుండా, కాలవ నిండా ఇసుక మొత్తం చేరడంతో కాలువ మొత్తం పూర్తిగా మూసుకుపోయింది. వర్షం వస్తే కాలువలలో పారాల్సిన మురికి నీరు మొత్తం రోడ్లపైనే పారే పరిస్థితి . అధికారులు వీటి పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.



## డెంగ్యూ, మలేరియా విష జ్వరాల బారిన పడే అవకాశం

పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం నగర పాలక సంస్థలలో సర్వసాధారణమే అయింది. చర్యలు చేపట్టాల్సిన ఉన్నత అధికారులు నిద్రమత్తు వదలడం లేదు. దీంతో నగరంలో ఎక్కడ పారిశుధ్యం అక్కడే పడకేసిందని చెప్పవచ్చు. దీంతో దోమల బెడద ఎక్కువ అవ్వడంతో నగర ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ లాంటి విష జ్వరాల బారిన పడడమే కాక శ్వాసకోశ సంబంధిత వ్యాధిన పడే అవకాశం ఉంది. నగర ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.నగరంలో మురికి కాలువలతో పాటు చెత్త పేరుకుపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది.మురుగునీరుపారే కాలువలు పూర్తిగా మట్టితో నిండిపోవడంతో ప్రజలు దుర్వాసన మధ్య జీవనం సాగిస్తున్నారు. వర్షం పడితే మురుగునీరు రోడ్లపైకి చేరే పరిస్థితి ఉంది. అయినప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం సమస్యలను పట్టించుకోకపోవడంతో నగర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేయాల్సిన అధికారులు తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి. వాస్తవ పరిస్థితులను పరిశీలన చేయాల్సిన అధికారులు కేవలం కాగితాలపై చూపిస్తూ కాలయాపన చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పట్టణంలో పెద్ద ఎత్తున విషజ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముందస్తు చర్యలు తీసుకోకపోతే పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉందని అంటున్నారు. అయినప్పటికీ అధికారులు మాత్రం స్పందించడం లేదు.

ఇప్పటికైనా అధికారులు మేల్కొని పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి చెత్తను తొలగించడం, కాలువలను శుభ్రం చేయడం, దోమల నివారణ మందులు పిచికారీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దోమల కోసం ఫాగింగ్ చేయాల్సిన సిబ్బంది కనుచూపుమేర చూస్తున్నా కనిపించడం లేదు. మురికి కాల్వల పై ప్రత్యేకంగా వాకింగ్ మిషన్లతో వారాంతపు వేళల్లో సిబ్బంది పని చేయాల్సి ఉన్నప్పటికీ వారు సక్రమంగా నగరపాలక సంస్థలో పనిచేయడం లేదని చెప్పవచ్చు. దీంతో నగరంలో దోమలు వృద్ధి వ్యాప్తి చెంది నగర ప్రజల ప్రాణాలు విష జ్వరాలకు బలవుతున్నాయి. ప్రత్యేకించి అధికారులు వీటిపై దృష్టి పెట్టి సమస్య ఆత్మకవీధులలో, ప్రదేశాలలో ప్రత్యేకంగా సిబ్బందితో వాగించే దోమల నివారణ కట్టడి చేయాల్సిన అవసరం ఉంది. వీటి పై నగర కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి.పారిశుద్ధ్యం నిర్లక్ష్యంపై వ్యవహరిస్తున్న అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలా కాకుంటే నగరంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారి విష జ్వరాలు ప్రభలి ప్రజల ప్రాణాలు పోయే ప్రమాదం ఉంది. నగర కమిషనర్ పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పారిశుధ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలి.







printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com